ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
5
ఆదివారం 18 మే 2025

ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 40.0
కనిష్ఠం : 27.0

286 మంది కానిస్టేబుళ్ల బదిలీ

■ లోపలి పేజీలో..

నేడే జేఈఈ అడ్వాన్స్డ్

» ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెంల్లో ఐదు పరీక్ష కేంద్రాలు

ఏలూరు అర్బన్, మే 17(ఆంధ్రజ్యోతి):ఐఐటీల్లోని ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆదివారం జరిగే జేఈఈ అడ్వాన్స్డ్‌కు పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 180 మంది, సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ స్కూలు కేంద్రంలో 144 మంది, భీమవరం డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో 136 మంది, తాడేపల్లిగూడెం వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో 240, శశి ఇంజనీరింగ్ కళాశాలలో 200 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి షిఫ్టులో పేపర్-1, మధ్యాహ్నం రెండున్నర నుంచి సాయంత్రం ఐదున్నర వరకు రెండో షిఫ్టులో పేపర్-2 పరీక్ష జరుగుతుంది. పరీక్షకు అరగంట ముందే గేట్లు క్లోజ్ చేస్తారు.

రేపటి నుంచి ఈఏపీసెట్, టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు, ఏపీ ఈఏపీసెట్-2025 (పూర్వపు ఎంసెట్) పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 19, 20 తేదీల్లో, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు 21నుంచి 27 వరకు రోజుకు రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగుతాయి. ఉదయం షిఫ్టు పరీక్ష 9 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్టు పరీక్ష 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్ష ప్రారంభ సమయానికి ఒక్కనిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని నిర్వాహకులు స్పష్టం చేశారు. గంట ముందుగానే సంబంధిత పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. అభ్యర్థులు దరఖాస్తు సమయంలో సబ్మిట్ చేసిన ఫిల్డ్ ఇన్ అప్లికేషన్ కాపీ, రెండు ఫొటోలు, హాల్ టిక్కెట్‌ను వెంట తీసుకెళ్లాలి. ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ స్కూలు, ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశారు.

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 19 నుంచి 28 వరకు, దూరవిద్య (అపోస్) సప్లిమెంటరీ పరీక్షలు 19 నుంచి 24 వరకు జరుగుతాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఇటీవల జరిగిన టెన్త్ రెగ్యులర్ పరీక్షల్లో ఫెయిలైన 5,866 మంది బాల బాలికలతోపాటు, 1,841 మంది ప్రైవేటు విద్యార్థులు కలిపి మొత్తం 7,707 మంది సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 40 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్షల నిర్వహణకు 545 మంది ఇన్విజిలేటర్లు, 40 మంది చొప్పున చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లను నియమించారు. పరీక్షలు ముగిసిన అనంతరం జవాబు పత్రాల మూల్యాంకనం ఈనెల 31 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఏలూరు సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూలులో నిర్వహిస్తారు. ఏపీ సార్వత్రిక విద్యాపీఠం (అపోస్) దూరవిద్య టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలో జంగారెడ్డిగూడెం, చింతలపూడి, ఏలూరు, ఆటపాక, నూజివీడులతోపాటు, ప్రత్యేకంగా ఐదుగురు అభ్యర్థుల కోసం ఏలూరు జిల్లా జైలులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 488 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇక దూరవిద్య ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కోసం ఏలూరు శనివారపుపేట, నూజివీడులతోపాటు, ఇద్దరు అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ఏలూరు జిల్లా జైలులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 516 మంది దరఖాస్తు చేసుకున్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం వేర్వేరుగా సీఎస్‌లు, డీవోలు, కస్టోడియన్లు, ఇన్విజిలేటర్ల నియామకాలు పూర్తయ్యాయి.

నిబంధనాలు!

» బియ్యం కార్డు పొందేందుకు తప్పని కష్టాలు
» పేరు తొలగించడానికి డిలీట్ ఆప్షన్ లేదట..
» జిల్లాలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు 9142

ఏలూరు సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): 'మాది చిన్న కుటుంబం.. మాకు ఇద్దరు పిల్లలు. నా భర్త చనిపోయారు. 2016లో జరిగిన సాధికార సర్వేలో కుటుంబ పెద్దగా నాకు రేషన్ కార్డు ఉంది. నా కుమారుడికి ప్రైవేటు ఉద్యోగం రాగా ఆదాయం పొందుతున్న కుమారుడు ఇంటిలో ఉన్నాడని కార్డు రద్దు చేశారు. ప్రస్తుతం నా కుమారుడికి పెళ్లి అయి ఇతర రాష్ట్రంలో ఉంటున్నాడు. ఇప్పుడు కొత్త కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించడంతో గతంలో రద్దు చేసిన మా కార్డు నుంచి మా కుమారుడి పేరు తీసివేసి కార్డు పునరుద్ధరించాలని సచివాలయానికి వెళితే, 2016 సాధికార సర్వే ప్రకారం కుటుంబ పెద్దతో మ్యాపింగ్ అయి ఉన్న కుటుంబ సభ్యుల పేర్లు తొలగించడానికి అవకాశం లేదని సచివాలయ ఉద్యోగులు చెబుతున్నారు. మా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. ఇప్పుడు కనీసం వితంతు పెన్షన్ పొందాలన్నా ఆ కార్డులో నా కుమారుడి పేరు తీసివేయాల్సి ఉంది'.. - ఇది ఏలూరు అశోక్‌నగర్‌కు చెందిన పొడబాటి మేరి ఆవేదన. ఇలా ఎందరో బియ్యం కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చి వివిధ రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

2016లో జరిగిన ప్రజా సాధికార సర్వే సందర్భంగా కుటుంబ పెద్ద ఆధార్ నంబర్‌తో మిగతా సభ్యులు అంటే భార్య, పిల్లల ఆధార్ నెంబర్లను లింక్/మ్యాపింగ్ చేశారు. కుటుంబంలో ఎవరైనా ఆదాయం కలిగి ఉంటే మొత్తం రేషన్ కార్డునే కొంతకాలం క్రితం రద్దు చేశారు. పెళ్లి చేసుకుని లేదా విడిపోయి లేదా భర్త / భార్య చనిపోయి ఒంటరిగా జీవిస్తున్న లేదా కనీసం ఆదాయంతో పిల్లలను పోషించుకుంటున్న వారి విషయంలో తాజాగా రేషన్ కార్డు నుంచి తొలగింపులు/ చేర్పులు చేయమని అడిగితే 2016 ప్రజా సాధికార సర్వే డేటాకు డిలీట్ ఆప్షన్‌ను ప్రభుత్వ ఇవ్వనందున కుటుంబ పెద్ద ఆధార్ నెంబర్‌తో మ్యాప్ అయిన మిగతా సభ్యుల పేర్లను తొలగించలేమని సచివాయాల సిబ్బంది చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా కొత్త బియ్యం కార్డులు, మార్పులు, చేర్పులు కోసం 9,142 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో చిరునామా (అడ్రస్) మార్పుల కోసం 177, ఆధార్‌లో మార్పుల కోసం 93, కార్డులో చేర్పుల కోసం 6,673, తొలగింపుల కోసం 260, కొత్తగా బియ్యం కార్డుల కోసం 959, స్ప్లిట్టింగ్ (విభజన) కోసం 658, కార్డులు సరండర్ చేసినవి 11 ఉన్నాయి. ఇందులో 341 కార్డు దరఖాస్తులు అప్రూవల్ కాగా 8,801 దరఖాస్తులు అప్రూవల్ కావాల్సి ఉందని చెబుతున్నారు.

• పరిసరాల పరిశుభ్రత పాటించాలి : కలెక్టర్


గుణ్ణంపల్లిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ద్వారకాతిరుమల, మే 17 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గుణ్ణంపల్లిలో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా 'బీట్ ది హీట్' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వైద్యశిబిరాలను సందర్శించారు. చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను సందర్శించారు. క్లాప్ మిత్రలు, గ్రీన్ అంబాసిడర్లను సన్మానించారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. జంగారెడ్డి గూడెం ఆర్డీవో ఎంవీ రమణ, ఎంపీడీవో ప్రకాశ్, తహసీల్దార్ సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

• పరిసరాల శుభ్రతతో ఆహ్లాదం : ఎస్పీ


మొక్క నాటుతున్న ఎస్పీ కేపీఎస్ కిశోర్

ఏలూరు క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ సిబ్బంది ఉద్యోగం చేసే ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆహ్లాదకరమైన వాతావరణం, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, దీనివల్ల ఒత్తిడి లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని ఎస్పీ కేపీఎస్ కిశోర్ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పర్యవేక్షణలో ఏఎస్పీ సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఏఆర్ ఏఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐ పవన్ కుమార్, సిబ్బంది కలిసి మొక్కలు నాటారు.

పల్లెకు పోదాం.. చలో చలో!



పల్లెనిద్ర దిశగా యంత్రాంగం

రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి ఏడాదికి దగ్గరవుతుండటంతో తగినంత పాలనా మార్పు చూపించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. జిల్లా స్థాయి అధికారులను పల్లెనిద్రకు పంపబోతోంది. గతంలోను టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పల్లెబాట పట్టి ఆనాడు అందరికీ చేరువయ్యారు. తిరిగి మరోమారు పల్లెనిద్ర పేరిట క్షేత్రస్థాయికి యంత్రాంగమే కదలి రాబోతోంది.

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

» జిల్లాస్థాయి అధికారులు ఒకట్రెండు రోజులు అక్కడే.. సమస్యల పరిశీలన-పరిష్కారం
» ఇప్పటికే గ్రామాలకు పోలీసులు
» అన్ని అంశాలపై స్థానికులకు అవగాహన యత్నం
» అదే బాటలో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్

తెలుగుదేశం అధికార పగ్గాలు చేపట్టిందంటే చాలు గతం కంటే మించి పాలనా వ్యవహారాల్లో పెను మార్పులు చేయాల్సిందే. అధికారుల దగ్గర నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎవరెవరు ఏ స్థాయిలో ప్రజల మధ్య ఎలా నడుచుకోవాలో మార్గ నిర్దేశం జరుగుతుంది. ఐదేళ్ల పాటు జగన్ పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను పునరుద్ధరించాలంటే క్షేత్ర స్థాయిలో జనం సంతృప్తి పరిచేలా నిర్ణయాత్మకంగా వ్యహరించడమేనని భావించి ఆ మేరకు జిల్లాస్థాయి యంత్రాంగం పల్లెబాట పట్టాలని ఆశిస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ నెల మూడోవారం నుంచే పల్లెనిద్ర చేసే దిశగా కార్యాచరణ సిద్ధమవుతోంది. జిల్లాస్థాయిలో కలెక్టర్, ఎస్పీతో సహా మిగతా ఐఏఎస్, ఐపీఎస్, వివిధ విభాగాల అధిపతులంతా క్షేత్రస్థాయి బస చేయాల్సిందే. జనం మధ్యే ఒకటి, రెండు రోజులు గడపడం, ఆయా గ్రామ సమస్యలను వడబోయడం, పరిష్కారాలకు తెరతీయడం, స్థానికులు కోరుకున్నట్లుగా గ్రామ అవసరాలను గుర్తించడం, వివాదాస్పద వ్యవహారాలను పరిష్కరించడం వంటి చర్యల దిశగా అడుగులు వేయబోతున్నారు. మొదటి, రెండో రోజు అధికారులు ఎక్కడెక్కడ బస చేయాలో నేడో,రేపో ప్రభుత్వం నిర్దేశం చేయబోతున్నట్టు సమాచారం.

ఇప్పటికే పోలీస్‌శాఖ ముందడుగు

పోలీస్ అంటేనే ప్రజల్లో ఉన్న విరుద్ధ భావనలను పూర్తిగా తుడిచిపెట్టేందుకే పోలీస్‌శాఖ జిల్లాలో ముందడుగు వేసింది. జిలా ఎస్పీ శివప్రతాప్ కిశోర్ ఇప్పటికే ఆయా స్టేషన్ల వారీగా ఎస్సై, సీఐలతో పాటు పోలీస్ సిబ్బందిని పల్లెనిద్రకు పంపుతున్నారు. వీరంతా గ్రామాలకు చేరుకుని ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే డయల్ 112కు సమాచారం అందించడం, ఆపై 10-15 నిమిషాల్లోనే పోలీసులు బాధితులకు సహాయం చేస్తారనే విషయంతో పాటు, సైబర్ నేరాలకు పాల్పడితే డయల్ 1930కు సమాచారం ఇస్తే ఎలాంటి సాయం అందిస్తారో క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీది వివాదం చేయకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని పదేపదే అవగాహన కల్పించే ప్రయత్నం జరుగుతోంది. ఇప్పటికే కుక్కునూరుతో పాటు ఏడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది పల్లెనిద్ర చేసి రికార్డు సృష్టించారు. మారుమూల ప్రాంతాల్లో నిద్రించేందుకు వీరు వెనకాడకపోవడం విశేషం.

చింతలపూడి ఎమ్మెల్యే సైతం..

పల్లెవాసులతో మమేకం అయ్యేందుకు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ముందుకొచ్చారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి లో ఆయన శుక్రవారం రాత్రి బస చేసి స్థానికులతో సమస్యలపై చర్చించారు. తెలుగుదేశం ప్రజాప్రభుత్వ మని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమన్నారు. కాగా ఆయన అర్ధరాత్రి వరకు ప్రజల తోనే ఉండి ప్రజల సమస్యలను విన్నారు. వారితో కలిసి భోజనం చేశారు. గ్రామంలోనే ఒక మత్స్యకారుడి ఇంటి వద్ద నిద్రించారు. ఆయనతో పాటు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


కుక్కునూరు మండలం దాచారంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్రలో భాగంగా ప్రజలతో సమావేశమైన పోలీసులు

రేపు డీఆర్‌సీ సమావేశం

ఏలూరు, మే 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం (డీఆర్‌సీ) ఈనెల 19న సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరగనుంది. ఈ మేరకు కలెక్టర్ కె.వెట్రిసెల్వి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు పాల్గొంటారు.


మరమ్మతులకు గురైన మోటారు

'పట్టిసీమ' మోటారుకు మరమ్మతులు

పోలవరం, మే 17 (ఆంధ్రజ్యోతి) : పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో ఒక మోటారు మరమ్మతులకు గురవ్వడంతో సంబంధిత కాంట్రాక్టరు శనివారం ఆ మోటారును విప్పించి మరమ్మతులు చేపట్టారు. గతంలో మెగా ఇంజనీరింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఎత్తిపోతల పథకం నిర్వహణ లోటుపాట్లు లేకుండా జరిగేదని, నూతనంగా నిర్వహణ బాధ్యతలు స్వీకరించిన పవర్ సొల్యూషన్స్ సంస్థ నిర్వహణ లోపంతో ఎత్తిపోతల పథకంలో తరచూ మరమ్మతులు చోటు చేసుకుంటున్నాయని పలువురు రైతులు చెబుతున్నారు. ఈ విషయంపై పట్టిసీమ ఎత్తిపోతల పథకం డీఈఈ పెద్దిరాజుని వివరణ కోరగా 24 మోటార్లలో 23 మోటార్లు సక్రమంగానే పనిచేస్తున్నాయని, మరమ్మతులకు గురైన మోటారుకు నిర్వాహక సంస్థ నిపుణులు మరమ్మతులు చేస్తున్నట్టు తెలిపారు.

సర్దుపోటు!

» నూజివీడు ట్రిపుల్ ఐటీపై మరో క్యాంపస్ భారం
» ఒంగోలు క్యాంపస్‌ను ఆర్కే వ్యాలీ, నూజివీడులో సర్దుబాటుకు నిర్ణయం

(నూజివీడు టౌన్)

రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలకు సంబంధించి పరిపాలనా నిర్ణయాలు నూజివీడు ట్రిపుల్ ఐటీకి పెనుభారంగా మారుతున్నాయి. ఇప్పటికే దాదాపు దశాబ్ద కాలంగా నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శ్రీకాకుళం క్యాంపస్‌కు సంబంధించి ఓ విభాగం నడుస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న తాజా నిర్ణయంతో అటు ఒంగోలు క్యాంపస్ భారం సైతం నూజివీడు క్యాంపస్‌పై పడనుంది.

2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవో 18 ద్వారా ఆర్జీయూకేటీని ఏర్పాటు చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నూజివీడు, ఆర్కేవ్యాలీ, బాసరలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లను ఏర్పాటు చేశారు. తొలుత క్యాంపస్‌కు 2వేలమందిని కేటాయించగా రాజశేఖర్‌రెడ్డి అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోశయ్య ప్రభుత్వం ట్రిపుల్ ఐటీల్లో సీట్ల సంఖ్యను వెయ్యికి కుదించింది. అయితే రాష్ట్ర విభజన అనంతరం బాసర తెలంగాణ రాష్ట్రానికి వెళ్లిపోగా నవ్యాంధ్రలో ట్రిపుల్ ఐటీల్లో సీట్లు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాటి నవ్యాంధ్ర ముఖ్య మంత్రి చంద్రబాబు రెండు క్యాంపస్‌లలో సీట్లను పెంచడానికి బదులు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా అటు శ్రీకాకుళంలో, ఒంగోలులో నూతన క్యాంపస్‌లను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే మౌలిక వసతుల కల్పన పూర్తి అయ్యేవరకు శ్రీకాకుళం క్యాంపస్‌ను నూజివీడులో, ఒంగోలు క్యాంపస్‌ను ఆర్కే వ్యాలీలో నిర్వహించేలా చర్యలు చేపట్టారు. తదనంతరం ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం ఒంగోలు క్యాంపస్‌ను ఒంగోలులోని రావ్ అండ్ నాయుడు క్యాంపస్‌లో ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కనిగిరి పరిసర ప్రాంతాల్లో ట్రిపుల్ ఐటీ శాశ్వత భవనాలను నిర్మించేందుకు చర్యలు చేపడుతుండగా, పరిపాలన సౌలభ్యం కోసం అంటూ ప్రస్తుతం నడుస్తున్న రావ్‌అండ్ నాయుడు క్యాంపస్ విద్యార్థులను అటు ఆర్కేవ్యాలీ, ఇటు నూజివీడు క్యాంపస్‌లకు సమానంగా విభజిస్తూ తరగతులను ఈ రెండు క్యాంపస్‌లలో నిర్వహించేలా చర్యలు చేపట్టినట్టు సమాచారం. ఫలితంగా ఇప్పటికే ఇటు శ్రీకాకుళంకు సంబంధించి పాక్షిక క్యాంపస్ భారం నూజివీడు క్యాంపస్‌పై ఉండగా, ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇటు ఒంగోలు క్యాంపస్ భారం నూజివీడు క్యాంపస్ పై పడనున్నట్టు సమాచారం.

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌ను నూజివీడులో పాక్షికంగా కొనసాగిస్తూ 2024-25 విద్యాసంవత్సరం వరకు ఇంజనీరింగ్ తృతీయ, చివరి సంవత్సరం తరగతులను నూజివీడు క్యాంపస్‌లో నిర్వహించారు. అయితే తాజా నిర్ణయంలో శ్రీకాకుళం క్యాంపస్‌కు సంబంధించిన పీయూసీ తరగతులను, ఒంగోలు పీయూసీ తరగతులను ఇక్కడ నిర్వహించాలని నిర్ణయించడంతో అటు అధ్యాపకులు సైతం ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఎదురవుతోందని పలువురు అధ్యాపకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే శ్రీకాకుళం క్యాంపస్‌కు సంబంధించిన విద్యార్థులకు నూజివీడు ఓల్డ్ క్యాంపస్‌లోని భవనాల ను ఉపయోగిస్తుండగా, తాజాగా వస్తున్న విద్యార్థులకు వసతి, అకడమిక్ సౌకర్యాలను వెతకాల్సిన పరిస్థితి నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో నెలకొంది.



ఏలూరు ఏఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ఏలూరు ఏఎంసీ చైర్మన్‌గా మామిళ్ళపల్లి పార్థసారథి, వైస్ చైర్మన్‌గా నడపన సూర్యకుమారి, సభ్యుల చేత శనివారం ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరయ్యారు.

■ లోపలి పేజీలో..

గాలి..వాన

» జిల్లాలో పలు మండలాల్లో భారీ వర్షం
» పల్లపుప్రాంతాలు జలమయం
» పోలవరంలో విరిగిపడ్డ చెట్లు, విద్యుత్ స్తంభాలు
» తడిచిన మొక్కజొన్న, ధాన్యం రాశులు


పోలవరం బెస్తావీధిలో విరిగిపడ్డ భారీ వృక్షం

ఏలూరు సిటీ/పోలవరం/పెదపాడు/కొయ్యలగూడెం, మే 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఏలూరు నగరంతో పాటు దెందులూరు, చింతలపూడి, పోలవరం, ఉంగుటూరు నియోజకవర్గాలలోని పలు మండలాల్లో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. ఆరబోసిన ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. ఏలూరు నగరంలో రహదారులన్నీ జలమయం అయ్యాయి. పోలవరం మండలంలో ఈదురుగాలులకు పలుచోట్ల భారీ వృక్షాలు రోడ్లపై కూలి వాహనాల రాకపోలకు అంతరాయం కలిగింది. విద్యుత్ స్థంబాలు విరిగిపడి విద్యుత్ వైర్లు తెగిపడడంతో విద్యుత్ సరఫరాకి అంతరాయం కలిగింది. పోలవరం, గూటాల, పట్టిసీమ, కొత్తపట్టిసీమ గ్రామాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న పంట తడిచింది. బెస్తావీధిలో భారీ బూరుగు వృక్షం, బీసీ కాలనీలో, ముప్పిరిశెట్టి వారి వీధిలో వేపచెట్టు విద్యుత్ స్థంభాలపై పడడంతో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. పెదపాడులో రోడ్లు జలమయమ్యాయి. రోడ్ల పక్కల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. కొయ్యలగూడెం మండలంలో కురిసిన వర్షం వల్ల వరి, మొక్కజొన్న రైతులకు కొంతమేర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. కాగా వారం రోజులుగా ఉక్కబోత, వేడిగాలులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు వర్షం పడడంతో కాస్తా సేద తీరారు.


పోలవరంలో విరిగిపడిన చెట్టు



చినవెంకన్న దర్శనార్థం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులు

చిన వెంకన్నకు భక్తుల తాకిడి

ద్వారకాతిరుమల, మే 17 (ఆంధ్రజ్యోతి): గోవిందనామస్మరణతో ద్వారకాతిరుమల క్షేత్రం మారుమోగింది. వేసవి సెలవులతో పాటు స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయానికి స్వామి దర్శనార్థం విశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. సుమారు 18 వేల మంది పైబడి భక్తులు స్వామివారిని దర్శించినట్టు ఆలయ వర్గాల అంచనా. స్వామి వారి ఉచిత దర్శనానికి దాదాపు రెండు గంటల పైబడి సమయం పట్టింది. దర్శనానంతరం భక్తులు ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

స్వామి వారిని దర్శించుకున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్, కలెక్టర్ వెట్రిసెల్వి

చిన వెంకన్నను శనివారం ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి దర్శించుకున్నారు. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తి జవహర్‌కు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలవారికి మరింత మేలు జరగాలని ఆ దేవదేవుని కోరుకున్నట్లు చెప్పారు. కలెక్టర్ వెట్రిసెల్వి శ్రీవారి దివ్యమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం గజ, గోశాలను సందర్శించారు. సప్తగోకులంలో గోపూజ చేశారు. గజలక్ష్మి నుంచి ఆశీర్వాదాన్ని అందుకున్నారు.



జవహర్‌కు స్వామివారి ఫొటో అందిస్తున్న ఆలయ అధికారులు



గజలక్ష్మి నుంచి ఆశీర్వాదం అందుకుంటున్న కలెక్టర్



గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సత్తి సుబ్బారెడ్డికి ఆంజనేయస్వామి చిత్రపటం అందజేస్తున్న ఈవో చందన

ద్వారకాతిరుమల, మద్ది క్షేత్రాల్లో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ద్వారకాతిరుమల/జంగారెడ్డిగూడెం, మే 17 (ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి శనివారం సందర్శించారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. స్వామివారి మూల విరాట్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈవో ఆర్వీ చందన, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు వేదాశీర్వచనాలు అందజేశారు. పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వస్వామిని దర్శించుకున్నారు. జంగారెడ్డిగూడెం సివిల్ జడ్జి కిషోర్ కుమార్, జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కెఎస్ఆర్ తేజస్వి, భీమడోలు మేజిస్ట్రేట్ ప్రియదర్శిని, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవి.రమణ పాల్గొన్నారు.



అభయాంజనేయస్వామి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని సతీమణి రాధారాణి

ఘనంగా అప్పనవీడు అభయాంజనేయస్వామి ఉత్సవాలు ప్రారంభం

పెదపాడు, మే 17 (ఆంధ్రజ్యోతి) : పెదపాడు మండలం అప్పనవీడులోని ప్రసిద్ధి చెందిన అభయాంజనేయస్వామి వారి 24వ హనుమజ్జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సతీమణి రాధారాణి ఉత్సవాలను ప్రారంభించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలు ఈనెల 22వ తేదీ వరకు నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలిరోజు స్వామివారికి సుప్రభాతసేవ, 1008 గులాబీ పూలలు, వెండి, బంగారు పుష్పాలతో ప్రత్యేక పూజలు, నక్షత్ర హారతి నిర్వహించారు. సాయంత్రం కూచిపూడి నృత్య ప్రదర్శన, మ్యూజికల్ నైట్ నిర్వహించారు. కార్యక్రమంలో వేమూరి శ్రీనివాసరావు, గారపాటి రామసీత, వడ్డీ వాసవి, మరడాని రవికుమార్, మట్టా శ్రీనివాసరావు, ఇవో తారకేశ్వరరావు, ఆలయ సిబ్బంది, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎంపీ పుట్టాను కలిసిన హీరో బెల్లంకొండ శ్రీనివాస్

ఏలూరు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి) : హీరో బెల్లంకొండ శ్రీనివాస్, భైరవం సినిమా యూనిట్ సభ్యులు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌ను శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీని ఆహ్వానించగా తప్పనిసరిగా విచ్చేస్తానని వారికి చెప్పారు.







అగ్నిపూల అందాలు...

చెట్టు నిండుగా పూలతో అగ్నిపూల చెట్లు చూపరులకు కనువిందు చేస్తున్నాయి. గతంలో రహదారుల పక్కనే ఉండి ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచేవి. రోడ్డు విస్తరణ పనుల్లో ఇవి కనుమరుగవుతున్నాయి. ఆకులు లేకుండా చెట్టునిండా కేవలం పూలు మాత్రమే పూయడం దీని ప్రత్యేకత. ద్వారకాతిరుమల నుంచి సత్తెన్నగూడెం వెళ్లే రహదారి, శ్రీవారి శేషాచల కొండపైనా, పంగిడిగూడెం నుంచి వేంపాడుకు వెళ్లే దారిలోనూ ఈ చెట్లు ఆహ్లాదాన్నిస్తున్నాయి. రమణీయ సోయగాలతో పలువురిని ఆకట్టుకుంటున్నాయి.

- ద్వారకాతిరుమల (ఆంధ్రజ్యోతి)

జయహో జవాన్ !





అంబాల రెజిమెంట్ హెడ్ క్వార్టర్‌లో ఉదయ భాస్కరరావు విగ్రహ ఆవిష్కరణ..ఈచిత్రంలో భాస్కర్ కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. (ఫైల్ ఫొటో)

సాహసికులకు స్ఫూర్తి ఉదయ భాస్కర్

భారత సైన్యంలో సేవలు

తణుకు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): ఆర్మీలో చేరి దేశ రక్షణకు పాటుపడాలని, భారతమాత సేవలో తరించాలనే లక్ష్యంతో చిన్నప్పటి నుంచి కఠోర శ్రమకోర్చి భారత సైన్యంలో సేవలందించిన ఎందరో ఉన్నారు. వారిలో తణుకుకి చెందిన మద్దిపాటి ఉదయ భాస్కరరావు సాహసయాత్ర సైనికులకు, పర్వతారోహకులకు స్ఫూర్తిగా నిలిస్తున్నాయి.ఆయన సాహసానికి గుర్తుగా ఆయన చదివిన కోరుకొండ సైనిక్ స్కూల్, లెఫ్టినెంట్‌గా పనిచేసిన అంబాల కంటోన్మెంట్‌లో, ఇండియన్ మౌంటనీరింగ్ ఇనిస్టిట్యూట్‌లోను ఆయన విగ్రహాలను, వస్తువులను వుంచడం ఆంధ్రులకు గర్వకారణంగా నిలుస్తుంది. 2015లో జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు తణుకులోని ఆయన సోదరుడు రాజశేఖర్ దంపతులను కూడా భారత ప్రభుత్వం ఆహ్వానించడంతో వారు హాజరయ్యారు.

తణుకు పట్టణానికి చెందిన మద్దిపాటి ఉదయ భాస్కరరావు చిన్నపప్పటి నుంచి సాహసంతో కూడిన పనుల్లో చురుగ్గా ఉండేవారు. అదే ఉత్సాహంతో కోరుకొండ సైనిక్ స్కూల్‌లో ఐదవ తరగతి నుంచి 11వ తరగతి వరకూ చదువుకున్నారు. పూనేలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో డిగ్రీ పూర్తి చేసి మిలటరీలో చేరారు. డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమీ (ఐఎంఏ)లో శిక్షణ పూర్తి చేశారు. 1982లో ఆయన 22 ఏళ్ల వయసులోనే సెకండ్ లెఫ్టినెంట్‌గా 71వ ఆర్మ్‌డ్ రెజిమెంట్ ఆఫీసర్‌గా పంజాబ్‌లో విధులు చేపట్టారు. 1984లో లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొంది 11వ ఆర్మ్‌డ్ రెజిమెంట్ జమ్మూ కాశ్మీర్‌కు బదిలీ అయ్యారు. ఆయనకు మొదటి నుంచి క్రీడలపై ఉన్న ఆసక్తి కశ్మీర్‌లోని పర్వతాలు అధిరోహించడంపై ఆసక్తిని పెంచాయి. పర్వతారోహణపై డార్జిలింగ్‌లో శిక్షణ పొందారు. ప్రపంచంలోనే ఎత్తైన యుద్ధభూమి సియాచిన్‌లో ఆరు నెలల పాటు ఉన్నారు.భారత్ సైన్యం తరపున అంటార్కిటికా యాత్రకు, హిమాలయాల కార్ ర్యాలీకి ఎంపికయ్యారు.

ఎవరెస్ట్ శిఖర అధిరోహణలో మృత్యువాత

ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరం అధిరోహించేందుకు తొలిసారిగా భారత సైన్యానికి చెందిన 45 మంది సాహసికుల బృందంలో ఉదయ భాస్కర్ చిన్న వయస్కుడు. అప్పటికి ఆయన వయసు 24 ఏళ్లు. మొత్తం బృందంలో చివరకు ఐదుగురు మాత్రమే ఎవరెస్ట్ శిఖరం సౌత్ పోల్ మీదుగా చేరుకున్నారు. కేవలం 200 మీటర్ల దూరంలో వుండగా గంటకు 240 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులకు, మైనస్ 50 డిగ్రీల హిమపాతంలో చిక్కుకుని అక్టోబరు 8న ఒకరు, 9న, 10న ఒకరు చివరగా ఉదయ భాస్కర్ మృత్యువాత పడ్డారు. ఉదయ భాస్కర్ ధైర్య సాహసాలు గుర్తించిన భారత ప్రభుత్వం ఆయన చదివిన కోరుకొండ సైనిక స్కూల్ ఆవరణలో, పనిచేసిన అంబాల కంటోన్మెంట్‌లో,పర్వతారోహణలో శిక్షణ పొందిన డార్జిలింగ్‌లోనూ ఉదయ భాస్కరరావు విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ వస్తు ప్రదర్శనశాలల్లో ఆయన ఫొటోలు, ఆయన వినియోగించిన వస్తువులను భద్రపరిచింది.

సాఫ్ట్‌వేర్ వదిలి సైన్యంలోకి..

భారత సైన్యంలో మేజర్‌లుగా సేవలందిస్తున్న తణుకు దంపతులు



బొల్లిన భావన, ఆదిత్య దంపతులు

తణుకు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి):సాఫ్ట్‌వేర్ ఉద్యోగం నేటి యువతకు కలల కొలువు. అలాంటి ఉద్యోగాన్ని, సౌకర్యాలను కాదని సైన్యంలో చేరి దేశ రక్షణలో సేవలందిస్తున్న మేజర్ బొల్లిన భావన నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. తణుకు పట్టణానికి చెందిన మేజర్ బొల్లిన భావన భారత రిటైర్డ్ మేజర్ జనరల్ బొల్లిన వెంకటరావు, సుజాతల కుమార్తె. తండ్రి భారత ఆర్మీ అధికారి కావడంతో భావన విద్యాభ్యాసం దేశంలోని వివిధ ప్రాంతాల్లో సాగింది. డెహ్రాడూన్, ఢిల్లీ, పూణే, హైద రాబాద్‌లతో పాటు భూటాన్ దేశంలో భావన విద్యాభ్యాసం చేశారు. బెంగుళూరులో క్రిస్టియన్ కళాశాలలో బీకాం, పూనేలో ఎంబీఏ ఫైనాన్స్ చదివారు. డెల్లాయిట్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా చేరి 2017 వరకూ ఉద్యోగం చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో ఎన్నో సౌకర్యాలతో మంచి వేతనాలు ఉన్నప్పటికీ 2017లో చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో చేరి మిలటరీ శిక్షణ పొందారు. అనంతరం 2018లో ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్‌గా విధులలో చేరారు. ప్రస్తుతం భారత ఆర్మీలో మేజర్‌గా కొనసాగుతున్నారు. దక్షిణ సుడాన్‌లో ఐక్య రాజ్యసమితి మిలటరీ పరిశీలకురాలిగా భారత ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. ఈమె భర్త ఆదిత్య నల్లూరి కూడా భారత ఆర్మీలో మేజర్. విశాఖ పట్టణానికి చెందిన ఆదిత్య బీటెక్ ఎలక్ట్రికల్ చదివి గూగుల్ సంస్థలో ఎన లిస్ట్‌గా ఒక సంవత్సరం పని చేశారు. అనంతరం ఇండియన్ మిలటరీ అకాడమీలో చేరి ఆర్మీలో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్‌గా ఈస్టర్న్ సెక్టార్, రాష్ట్రీయ రైఫిల్స్, జమ్ము అండ్ కశ్మీర్ వెస్టర్న్ సెక్టార్‌లలో విధులు నిర్వహించారు. పుస్తుతం జమ్మూ, కశ్మీర్‌లో మేజర్‌గా పనిచేస్తున్నారు.





అనశ్వరం నాటికలో దృశ్యం .. విడాకులు కావాలి నాటికలో ఒక సన్నివేశం

సందేశాత్మకంగా నాటక ప్రదర్శనలు

ఏలూరులో జాతీయస్థాయి నాటిక పోటీలు ప్రారంభం

ఏలూరు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించేవి నాటకాలని నాటకం సజీవమైనదని దాన్ని ప్రాణపదంగా చూసుకోవడం కళాకారులకు పరీక్ష వంటిదని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. శనివారం రాత్రి అంబికా సంస్థల వ్యవస్థాపకులు ఆలపాటి రామచంద్రరావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏలూరు వైఎంహెచ్ఏ, హేలాపురి కళాపరిషత్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి నాటక పోటీలు ప్రారంభమయ్యాయి. ఏలూరు ఎమ్మెల్యే చంటి, జడ్పీ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి నాటకోత్సవాలను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ మాట్లాడుతూ కళా రంగానికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నాలుగు రోజుల పాటు జరుగునున్న నాటకోత్సవాల్లో భాగంగా తొలిరోజు ప్రదర్శించిన రెండు నాటికలు ప్రేక్షకులను అలరించాయి. సందేశాత్మకంగా సాగాయి.

రెండు మనసుల సంఘర్షణే అనశ్వరం

మానసిక రోగులను నయం చేయడానికి మందులు ఉన్నాయి. డాక్టర్లు, మందుల వల్ల నయం కాక ఆత్మహత్యలకు పాల్పడిన వారందరికీ కౌన్సెలింగ్, సైకోథెరపీ ట్రీట్‌మెంట్ ద్వారా సూర్య పునర్జన్మను ప్రసాదిస్తాడు. కానీ ఏమీ తెలియని అమాయకులు, అనాగరికులు ఎందరో ? అటువంటి వాళ్ళలో ఒకరినైనా మార్చినప్పుడే నీ గొప్పతనమని సూర్యకు స్నేహితుడు చాలెంజ్ విసురుతాడు. సూర్య ఒక గిరిజన అమ్మాయి కల్పనకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థానానికి తీసుకువస్తాడు. ఉన్నత స్థానానికి వచ్చిన కల్పన సూర్య నుంచి దూరంగా వెళ్లి అనాథ శరణాలయం ఏర్పాటు చేసి అనాథలకు ఆశ్రయం ఇస్తుంది. సూర్య కల్పనను మర్చిపోలేక పిచ్చివాడిగా మారిపోతాడు. ఒక స్వచ్ఛంధ సేవా సంస్థ కల్పన సేవలను గుర్తించి సత్కరిస్తున్న సభలో సూర్య కల్పనను కలుసుకుంటారు. అప్పుడు వాళ్లిద్దరి మధ్య జరిగిన సంఘర్షణే అనశ్వరం నాటిక ఇతివృత్తం.

వివాహ వ్యవస్థపై సంధించిన బాణం..

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని, అందుకు భార్యభర్తల మధ్య ఉండవలిసిన వైవాహిక దాంపత్యానికి మినహాయింపులు ఏమీ లేదంటున్న నేటి యువతకు కనువిప్పు కలిగించేలా ప్రదర్శించిన 'విడాకులు కావాలి' నాటిక రక్తి కట్టించింది. ఆర్థికపరమైన స్వేచ్ఛలు పెరుగుతూ చిన్న చిన్న కారణాలతోనే భార్యభర్తల మధ్య తలెత్తే అభిప్రాయ బేధాలతో విడాకులు కోసం కోర్టుల చుట్టూ పరిగెత్తుతూ తమ పిల్లల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మారుస్తున్న నేటి తల్లితండ్రుల తీరును కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి నాటికను వల్లూరు శివప్రసాద్ రచించగా గంగోత్రిసాయి దర్శకత్వం వహించారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఎస్ఎమ్ఆర్ పెదబాబు, వైఎంహెచ్ఏ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు, సెక్రటరీ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షుడు ఇరదల ముద్దుకృష్ణ, సెక్రటరీ మజ్జి కాంతారావు, సంకు సురేష్, పెదపాటి రామకృష్ణ, మహమ్మద్ ఖాజావలీ పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో సిద్ధమవుతున్న కొత్త లగ్జరీ కారు

చింతమనేని కొత్త కారుకు షోకులు

మహానాడులో ప్రత్యేక ఆకర్షణ..

పెదవేగి, మే 17 (ఆంధ్రజ్యోతి) : నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మరోసారి వార్తల్లో నిలిచారు. తాజాగా ఆయన ఒక కొత్త లగ్జరీ కారును కొనుగోలు చేశారు. కారు కొనడం వింతేమీ కాదు. కానీ, ఆ కారును తన అభిరుచులకు తగ్గట్టుగా మార్చుకోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రూ.56 లక్షలతో కొనుగోలు చేసిన టయోటా లెజండరీ కారుకు మార్పులు చేయించారు. కారు ముందుభాగంలో ఉండే కంపెనీ లోగోను తీసి వేసి అక్కడ సైకిల్ గుర్తు ఏర్పాటు చేశారు. కారు పైభాగం (రూఫ్) మొత్తాన్ని పసుపు రంగుతో నింపారు. రాత్రి సమయంలో కారులో ఉన్న తాను బయటి వ్యక్తులకు కనబడేలా ముఖభాగంలో వెలుగు పడేలా అదనంగా లైటు ఏర్పాటు చేయించారు. ఈ ఏర్పాట్లకు మరో రూ.ఐదు లక్షలవరకు వ్యయమవుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కారులోనే తాను ఈనెల 27 నుంచి 29వ తేదీవరకు కడపలో జరిగే మహానాడుకు రోడ్డు మార్గాన భారీ ప్రదర్శనగా బయలుదేరి వెళ్తానని చెప్పారు.హైదరాబాద్‌లో సిద్ధమవుతున్న కారు ఆదివారం నాటికి దుగ్గిరాలకు తీసుకువస్తామని తెలిపారు. మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ప్రభాకర్ ఆనందంగా చెప్పారు.

కంటికి ఇంపు.. తింటే ముప్పు !

కాయలను మగ్గించేందుకు రసాయనాలు
వాటిని తింటే అనారోగ్యమంటున్న వైద్యులు



ఇరగవరం, మే 17 (ఆంధ్రజ్యోతి) : రోజుకో పండు.. ఆరోగ్యానికి మెండు అని వైద్యులు చెబుతుంటారు. కానీ నేడు మార్కెట్లో భిన్న పరిస్థితులు నెలకొంటున్నాయి. పండు తింటే క్రమేపీ ఆరోగ్యాలు క్షీణించి పోయే పరిస్థితులు వస్తున్నాయి. దీనికి కారణం రసాయనాలు వినియోగం. తణుకు నియోజకవర్గ పరిధిలో పండ్ల మార్కెట్‌లో కొందరు వ్యాపారులు అరటి, మామిడి కాయలను కృత్రిమంగా మగ్గిస్తున్నారు. వాటికి రసాయనాలు వినియోగిస్తూ ప్రజారోగ్యానికి చేటు తెస్తున్నారు. పూర్వం చెట్టున కాయలు పక్వానికి వచ్చిన తర్వాత అరటి గెలలు, మామిడి కాయలను కోసేవారు. తర్వాత కాయలను మగ్గపెట్టేందుకు అగరబత్తీలను వాడేవారు. అవి పండ్లు అవడానికి నాలుగు రోజుల వరకు పట్టేది. నేడు రసాయనాలు వినియోగిస్తుండడంతో గంటల్లోనే మగ్గిపోతున్నాయి. తణుకు మార్కెట్‌లో కొందరు వ్యాపారస్తులు రసాయనాలతో కాయలను మగ్గపెడుతున్నారు. ఇలా మగ్గించిన పండ్లు చూడటానికి బాగున్నా తినే సమయంలో అంత రుచిగా ఉండవని పలువురు పేర్కొంటున్నారు. తణుకు పట్టణంతో పాటు ఇరగవరం, అత్తిలి మండలాలలో సుమారు 70 నుంచి 100 వరకు అరటి, మామిడి పళ్ల వ్యాపారులు ఉండగా సగానికి పైగా వ్యాపారులు రసాయనాలు వాడుతున్నారు. మార్కెట్‌లో చైనా మందు విపరీతంగా వాడుతున్నారు. 100 మిల్లీ లీటర్ల మందు కేవలం 200 రూపాయలకే దొరుకుతుంది. ఈ రసాయనం చల్లడం వలన కేవలం గంటలోపే కాయలు రంగు వచ్చేస్తాయి. కొందరు వ్యాపారులు డ్రమ్ముల్లో రసాయనం కలిపి అందులో అరటి కాయలను ముంచుతున్నారు. ఇలా ప్రతి రోజు వేల సంఖ్యలో అరటి గెలలను సరఫరా చేస్తున్నారు. ఇవి తినడం ద్వారా క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు.

తనిఖీలు శూన్యం

మార్కెట్‌లో రసాయనాలతో మగ్గించిన పండ్లను విచ్చలవిడిగా విక్రయిస్తున్నా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు కన్నెత్తి చూడకపోవడంతో వ్యాపారస్తులకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది.ఇటువంటి వ్యాపారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

ఆకస్మికంగా తనిఖీలు చేపడతాం

మామిడి , అరటి పళ్ళను కార్బైడ్‌తో మాగేసి విక్రయించే దుకాణాలపై ఆకస్మికంగా తనిఖీలు చేపడతాం.వ్యవసాయ అధికారులతో కలిసి దాడులు నిర్వహిస్తాం. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులను గుర్తించి దుకాణాలు సీజ్ చేయడమే కాకుండా వారిపై కేసులు నమోదు చేస్తాం. ప్రజలకు వీటిపై అవగాహన కల్పిస్తాం.

- సుందరరామిరెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, భీమవరం

పౌర వలంటీర్లుగా చేరండి

ఏలూరు క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉన్న యువత మై భారత్ డిఫెన్స్ పౌర వలంటీర్లుగా చేరాలని జిల్లా నెహ్రూ కేంద్ర యువజన అధికారి సుంకర రాము యువతకు సూచించారు. ఏలూరు లక్ష్మీవారపుపేటలో ఉన్న నెహ్రూ కేంద్ర కార్యాలయంలో శనివారం వలంటీర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం వలంటీర్లకు అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలోని యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, సంక్షోభ సమయాల్లో కీలకపాత్ర పోషించడానికి యువ పౌరులను శక్తి వంతం చేయడానికి స్వచ్ఛంద దళాన్ని నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఉత్సాహవంతులైన యువత సివిల్ డిఫెన్స్‌లో చేరడానికి ఆన్‌లైన్ ద్వారా తమ పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. మై భారత్ పోర్టల్‌లో తమ నమోదు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.



వలంటీర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా నెహ్రూకేంద్ర యువజన అధికారి రాము

స్కూపీతోనే మాకు ఆనందం..

కుక్కపిల్లను కన్న కొడుకులా చూసుకుంటున్న దంపతులు



వారికి ఆ కుక్కపిల్లతో ఎనలేని అనుబంధం.. కన్నకొడుకులా దాన్ని చూసుకుంటారు.. దానికి ముద్దుగా స్కూపీ అని పేరు కూడా పెట్టుకున్నారు.. ఆచంటకు చెందిన ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్, మాధవి దంపతులు 2013లో ఒక కుక్క పిల్లను ఎక్కడి నుంచో తెచ్చుకుని పెంచుకుంటున్నారు. వారు ఎక్కడకి వెళ్లినా వారితో పాటే స్కూపీ ఉండాల్సిందే.. 2015లో జరిగిన గోదావరి పుష్కరాల్లో వారితో పాటు స్కూపీని కూడా తీసుకువెళ్లి పుష్కర స్నానాలు చేయించారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాల్లో తమతో తీసుకు వెళతామని గోదావరి స్నానాలు చేయిస్తామని వారు చెప్పారు. పిల్లలు లేరని దీన్నే కన్న కొడుకులా చూసుకుంటున్నామని తెలిపారు

- ఆచంట (ఆంధ్రజ్యోతి)

286 మంది కానిస్టేబుళ్ల బదిలీ

ఏలూరు క్రైం, మే 17(ఆంధ్రజ్యోతి): పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవడం ఎంతో ముఖ్యమని, ప్రజల భద్రతే లక్ష్యంగా ఉద్యోగం నిర్వర్తించాలని ఏలూరు జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ అన్నారు. ఏలూరు జిల్లాలో ఒకే ప్రాంతంలో ఐదేళ్ల పైబడి పనిచేసిన 286 మంది కానిస్టేబుళ్లకు పారదర్శకంగా బదిలీల ప్రక్రియను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనతో పాటు అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీస్‌స్టేషన్ల ఖాళీలను డిస్‌ప్లే చేసి ఖాళీలకు అనుగుణంగా కోరుకున్న స్థానాలకు సిబ్బందిని బదిలీ చేశారు. పట్టణాల్లో పని చేస్తున్న వారిని రూరల్ పోలీస్‌స్టేషన్లకు, రూరల్ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల బదిలీకి ప్రాధాన్యం ఇచ్చారు. ఈ బదిలీకి హాజరైన 286 మందికి భోజన వసతి ఏర్పాటు చేసి ఆయనే స్వయంగా వడ్డన చేసి సిబ్బందితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, ఎస్‌బీ ఎస్‌ఐ గంగాధరరావు, డీసీఆర్బీ ఎస్‌ఐ‌ఎస్ రాజారెడ్డి, పోలీసు అధికారుల సంఘ జిల్లా అధ్యక్షుడు ఆర్. నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు కార్యదర్శుల సస్పెన్షన్‌కు సిఫారసు

ఏలూరు, మే 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు మండలాల్లో పనిచేస్తున్న ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయడానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌కు సిఫారసు చేస్తూ రాష్ట్ర గ్రామ సచివాలయ, వార్డుశాఖ డైరెక్టర్ శివప్రసాద్ శనివారం నిర్ణయం తీసుకున్నారు. భీమడోలు మండలం భీమడోలు సెక్రటరీ-1 కేవీ లక్ష్మీరత్నం, టి.నరసాపురం మండలం టి. నరసాపురం సెక్రటరీ కెహరిక్షన్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని, వీరిపై తుది నిర్ణయం తీసుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్‌కు సరెండర్ చేస్తూ నిర్ణయం వెలువరించారు.



గ్రీన్‌పార్క్‌ను శుభ్రం చేస్తున్న జీఎం, ఉద్యోగులు

పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన ఉండాలి

తణుకు, మే 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలు పచ్చదనం, పరిశుభ్రత, గ్రీన్ ఎనర్జీపై అవగాహన కలిగి ఉండాలని ఆంధ్రా షుగర్స్ జనరల్ మేనేజర్ ఎ.సాంబశివరావు అన్నారు. శనివారం ఆంధ్రా షుగర్స్ ప్రాంగణం గ్రీన్ పార్కు వద్ద బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రత తీవ్రత, ఉపశమనం పొందే మార్గాలను, స్వచ్ఛత, పచ్చదనం, పరిశుభ్రత గ్రీన్ ఎనర్జీపై అవగాహన కల్గి ఉండాలని చెప్పారు. గ్రీన్ పార్కు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం పార్కును శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేశారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసు, పర్యావరణ విభాగం నుంచి జి. దనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్ల మాక్ డ్రిల్

ఏలూరు అర్బన్, మే 17 (ఆంధ్రజ్యోతి): వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా ఎన్‌సీసీ ఆంధ్రా బెటాలియన్ ఉమ్మడి పశ్చిమ జిల్లా కేడెట్లకు శనివారం స్థానిక సెయింట్ థెరిసా కళాశాలలో అగ్నిప్రమాదాల నివారణ, ఫైర్ ఫైటింగ్‌లపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఏలూరు అగ్నిమాపకశాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో ఆకస్మికంగా వంటగ్యాస్ లీక్ సంఘటనలు, అగ్ని ప్రమాదాలు, ప్రమాద తీవ్రతను ఎలా నియంత్రించాలో డెమో ద్వారా ఎన్‌సీసీ కేడెట్లకు చేయించారు ఎన్‌సీసీ జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ కొండయ్య తెలిపారు. ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అమిత్‌పాండే, క్యాంప్ కెప్టెన్ కె.శివశంకర్, ఉమ్మడి జిల్లా ఏఎన్‌ఓలు, పీఐ సిబ్బంది పాల్గొన్నారు.



మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

యువతి ఆత్మహత్యాయత్నం

ఏలూరు క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి): కొంతమంది తనను వేధిస్తున్నారని ఒక యువతి కూల్ డ్రింక్‌లో కలుపు మందు కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఏలూరులోని దక్షిణపువీధికు చెందిన ఒక యువతి (20) డిగ్రీ చదివి ఉద్యోగ ప్రయత్నాల్లో ఇంటి వద్ద ఉండి ప్రిపేర్ అవుతుంది. ఈ ప్రాంతంలో ఆమె కుటుంబం అద్దెకు ఉంటున్న యజమాని ఇంట్లో గత ఏడాది ఒకసారి, ఈ ఏడాది ఫిబ్రవరిలో మరోసారి బంగారం పోయింది. దీంతో ఆ ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆ యువతే ఈ నేరం చేస్తున్నదని అల్లరి చేస్తున్నారు. ఇటీవల ఆ సమీపంలోని మరో ఇంట్లో దొంగతనం జరగడంతో ఆ దొంగతనం ఆ యువతి, ఆ యువతి స్నేహితులు, మరో ఇద్దరు కలిసి ఈ నేరానికి పాల్పడ్డారంటూ అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయించారు. దీంతో పోలీసులు ఆ యువతిని పిలిచి వాగ్మూలం నమోదు చేసి పంపించి వేశారు. ఆ ముగ్గురు యువకులు తనను వేధిస్తున్నారంటూ 12వ తారీఖున జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. వారి వేధింపులు భరించలేక ఆ యువతి ఈనెల 16వ తేదీ సాయంత్రం కూల్‌డ్రింక్‌లో కలుపు కలుపుకుని తాగి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమె పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులు సమాచారం ఇచ్చారు.

మోటారు సైకిల్ దొంగకు ఏడాది జైలు శిక్ష

ఏలూరు క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి) : మోటారు సైకిల్ దొంగతనం చేశాడని ఒక యువకుడిపై నేరం రుజువు కావడంతో ఏడాది సాధారణ జైలు శిక్ష విధిస్తూ ఏలూరులోని స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ (ఎక్సైజ్ కోర్టు) కె స్పందన తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కొయ్యలగూడెం మండలం చొప్పరమన్నగూడెం గ్రామానికి చెందిన సప్పరపు మునుస్వామి (30) ప్రస్తుతం గణపవరం మండలం ముగ్గుళ్ల గ్రామంలో నివాసం ఉంటున్నాడు. గత ఏడాది ఏలూరులో మోటారు సైకిల్ అపహరించడంతో గణపవరం ఎస్ఐ మణికుమార్, ఏలూరు రూరల్ ఎస్ఐ సిహెచ్ దుర్గాప్రసాద్ కలిసి మునుస్వామిను అరెస్టు చేశారు. ఈ కేసు ఏలూరులోని ఎక్సైజ్ కోర్టులో విచారణ సాగింది. మునుస్వామిపై నేరం రుజువు కావడంతో జడ్జి శిక్ష విధించారు.

ఇటీవల నిడమర్రు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మరికొద్ది రోజులలో తన కుమార్తె పెళ్లి జరుగుతున్న వేళ బంధుమిత్రులకు పెళ్లి శుభలేఖలు పంచుతూ దెందులూరు మండలం గడిగ హోటల్ వద్ద రోడ్డు రోడ్డుపై వెళుతుండగా వెనుక నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ ఘటనలో హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రమాదం బారిన పడి ప్రాణాలు కోల్పోయారు.



హెల్మెట్‌తోనే ప్రాణానికి రక్ష

ప్రమాదాల బారినపడుతున్న యువత

ఇటీవల పెంటపాడులో జరిగిన రోడ్డు ప్రమాదం లో అడవికొలను గ్రామానికి చెందిన ఓ అక్కా తమ్ముడు యజమాని ఉదయాన్నే అక్కా చెరువుకు వెళ్లే హడావుడిలో వేగంగా వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న లారీని గమనించకుండా రోడ్డు దాటే ప్రయత్నం చేస్తుండగా లారీ ఢీకొని అక్కడికక్కడే చనిపోయారు. హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయాడు.

ద్విచక్రవాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వారిలో యువతే ఎక్కువగా ఉంటున్నారు. అతివేగంతో ఇష్టానుసారంగా రోడ్లపై వెళుతూ ప్రమాదాలు కోరితెచ్చుకుంటున్నారు. అతివేగం అనర్థం అని అధికారులు చెబుతున్నా లెక్కచేయకుండా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నేడు ఉమ్మడి పశ్చిమ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల తీరును పరిశీలిస్తే 75 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని పోలీసులు తెలియజేస్తున్నారు. దీనిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

నిడమర్రు, మే 17 (ఆంధ్రజ్యోతి) :

నేడు ఆధునిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఉరుకులు, పరుగుల జీవనం సాగిస్తున్నారు. ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, టార్గెట్‌తో కూడిన పనివిధానం వల్ల ఉద్యోగులు చాలామంది అనాలోచితంగా ప్రయాణాలు సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతు న్నారు. ఆఫీసులో ఈ రోజు ఏపని పూర్తి చేయాలనే, బాస్‌కు ఏవిధంగా సమాధానం చెప్పాలనే, ఇంట్లో పని ఒత్తిడితో కూడిన ఆలోచనలతో రోడ్డెక్కుతున్నారు. ఆ ఆలోచనలతోనే రోడ్లపై ఆలోచిస్తూ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

హెల్మెట్ లేకుంటే ప్రాణాపాయం..

హెల్మెట్ ధరించడం ఆరోగ్యంగా, నెమ్మదిగా చాలామంది యువత ఇప్పటికీ ఆలోచిస్తున్నారు. పోలీసుల బారిన భరించలేక హెల్మెట్ కొనక్కోవడం దానిని బండికి తగించుకోవడం, వేగంగా ప్రయాణించడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఓ సర్వే ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో 75 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని చెబుతున్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా తీవ్ర గాయాలైనప్పటికీ తల భాగం రక్షించబడుతుండడంతో క్షేమంగా బతికి బయటపడుతున్నారు.

నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం..

రోడ్డు ప్రమాదాలలో రెండో స్థానం సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ పెట్టుకోకపోవడంతో పాటు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాల బారిన పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ పెట్టుకుంటే సెల్‌ఫోన్ మాట్లాడడం కుదరకపోవడం వల్ల హెల్మెట్ లేకుండా ప్రయాణించడంతో ప్రాణాలు కోల్పోతున్నారు.

అవగాహన కల్పిస్తున్న యంత్రాంగం

హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి వారికి అవేర్నెస్ కల్పిస్తూనే వారి వద్ద జరిమానాలు వసూలు చేస్తుంది. ఈ జరిమానా భయం వల్ల చాలామంది హెల్మెట్ ధరించడానికి ముందుకు వస్తున్నారు. ఇష్టంలేక పోయినా పోలీసుల భయంతో హెల్మెట్‌లను అలవాటు చేసుకుంటున్నారు.

హెల్మెట్‌తో మెదడు భాగం సేఫ్



ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా ప్రయాణికుల అశ్రద్ధ కనిపిస్తోంది. మానవ శరీరంలో అత్యంత కీలక అవయవమైన మెదడును కాపాడుకోవడం కోసం హెల్మెట్‌ను ధరించాలి. హెల్మెట్ ధరించిన తర్వాత క్లిప్‌లు కూడా లాక్ చేసుకోవాలి. లేదంటే పెట్టుకున్న ప్రయోజనం ఉండదు.

డాక్టర్ పుప్పాల మురళీకృష్ణ, ఆర్థోపెడిక్ సర్జన్, టీపీజీ.

హెల్మెట్ ధారణ అలవాటు చేసుకోవాలి



ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం అలవాటుగా చేసుకోవాలి. రోడ్డు ప్రమాద సమయంలో మనిషి కింద పడిపోవడంతో మొదట ప్రయాణికుడు తల నేలను తాకుతుంది. మెదడుకు దెబ్బ తగిలిన దాని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. హెల్మెట్ తప్పనిసరిగా ధరించి మీ ప్రాణాలను కాపాడుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నూతన చట్టం ద్వారా హెల్మెట్ వాడకపోతే వేసే జరిమానాలను తెలియజేస్తున్నాం.

- డి.శ్రావణ్‌కుమార్, డీఎస్పీ, ఏలూరు

కోకో గింజలకు మద్దతు ధర ఇవ్వాలి

దెందులూరు,మే 17 (ఆంధ్రజ్యోతి) : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కోకో పంటకు కేజీకి రూ.500 మద్దతు ధర చెల్లించాలని కంపెనీ వారికి ఆదేశించినప్పటికీ, మద్దతు ధర ఇవ్వకపోగా కేజీకి రూ. 50 తగ్గించడం చాలా దారుణమని ఏపీ రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సోమవరప్పాడు పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి వద్ద మోండలీజ్ కంపెనీ ఆఫీసు గోడౌన్ వద్ద కోకో రైతు రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాస్, కోకో రైతు సంఘం అధ్యక్షుడు బొల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత నిరసన దీక్షకు ఆయన వచ్చి మద్దతు తెలిపి నిరసన దీక్షలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోకో పంట ద్వారా ప్రతి ఏడాది ప్రభుత్వానికి వెయ్యి కోట్ల డాలర్లు సంపాదిస్తున్నప్పటికీ రైతుల పట్ల కోకో కంపెనీలు చాలా చిన్నచూపు చూడడం దుర్మార్గమన్నారు. కోకో పంటను అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేయాలని రైతులతో కలిసి డిమాండ్ చేశారు. అనంతరం దెందులూరు తహసీల్దార్ బత్తుల సుమతి, సీఐ వెంకటేశ్వ రావు, దెందులూరు ఎస్ఐ శివాజీలకు కోకో రైతుల డిమాం డ్‌లను వినతిపత్రం ద్వారా అందించారు. రైతులకు మద్దతు ధర అందించే వరకు కోకో కంపెనీ గోడౌన్‌లో కార్యకలాపాలు నిలుపుదల చేయాలని లేకపోతే.. కంపెనికి తాళాలు వేస్తామని అధికారులకు రైతులు తెలిపారు. దెందు లూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశంతో వారి ప్రతినిధులు, టీడీపీ సీనియర్ నాయకులు తాతా సత్యనా రాయణ, పాలడుగు నరసింహారావు, పెదవేగి మండల టీడీపీ అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్, కోకో రైతులకు మద్దతు ప్రకటించారు. కోకో రైతు సంఘం ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరావు, పానుగంటి నరేష్, వైకేశవరావు, కె.ప్రభాకర్‌రెడ్డి, కొసేరు సతీష్, నాలుగు మండలాల కోకో రైతులు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.



సోమవరప్పాడులో మాట్లాడుతున్న ఏపీ రిటైర్డ్ డీజీపీ వెంకటేశ్వరావు

రేపటి నుంచి ఏలూరులో ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్

ఏలూరు అర్బన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబం ధించి సంస్కృతం, ఇంగ్లిష్, తెలుగు, హిందీ, గణితం, పౌరశాస్త్రం సబ్జెక్టుల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని ఈనెల 19నుంచి ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభిం చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావ రి జిల్లాకు సంబంధించి స్పాట్ వాల్యూయేషన్ క్యాంపు ఏలూరులో జరుగుతుందని వివరించారు. సంబంధిత సబ్జెక్టుల జవాబుపత్రాల మూల్యాం కనానికి నియమితులైన సీఈలు, ఎగ్జామినర్లు సోమవారం ఉదయం పది గంటలకు, స్క్రూ టినైజర్లు 20న ఉదయం పది గంటలకు స్పాట్ క్యాంపు ఆఫీసర్‌కు రిపోర్టు చేయాలని ఆదేశిం చారు. నియమితులైన సిబ్బందినందరినీ ఆయా కళాశాలలనుంచి స్పాట్ విధుల నిమిత్తం రిలీవ్ చేయాలని కళాశాల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు.

శ్రీవారి ట్రస్టుకు రూ.5.20 లక్షల విరాళం

ద్వారకాతిరుమల, మే 17 (ఆంధ్రజ్యోతి): చిన వెంకన్న నిత్యాన్నదాన పథకానికి ఓ దాత కుటుంబం శనివారం రూ.5.20 లక్షలను విరాళంగా అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం టి.తాడిమళ్ల గ్రామానికి చెందిన చింతల మోహన్ వెంకట దొరబాబు ఈ విరాళాన్ని తన కుటుంబ సభ్యుల పేరున ఆ ఆలయ కార్యాలయంలో జమ చేశారు. ఈ సం దర్భంగా అన్నదాన పర్యవేక్షకులు డీవీఎస్ రాజు దాత కుటుంబానికి విరాళం పత్రాన్ని అందజేశారు. శ్రీవారి దర్శన సౌకర్యాన్ని కల్పించారు.



దాత కుటుంబానికి విరాళం పత్రాన్ని అందిస్తున్న సూపరింటెండెంట్ రాజు

ఆవిరైన పుట్టినరోజు వేడుకల ఆనందం

ఆటోను ఢీకొన్న లారీ.. ఒకరి మృతి.. ఐదుగురికి గాయాలు

నూజివీడు టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి):అప్పటివరకు పుట్టినరోజు వేడుకల్లో ఆనందంగా గడిపిన యువకులు తిరిగి ప్రయాణంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం బారిన పడ్డారు. నూజివీడులో బర్త్‌డే ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు వెళ్లిన ఆరుగురు స్నేహితులు నూజివీడు నుంచి ఆటోలో తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న ఆటోను వెంకటాపురం వద్ద లారీ బలంగా ఢీ కొట్టింది. దీంతో హనుమంతులగూడెంకు చెందిన మంతెన అజయ్‌కుమార్(28) లారీ చక్రాల కింద పడి సంఘటన స్థలంలోనే మృతిచెందారు. మరో ఐదుగురు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. తీవ్రంగా గాయపడిన యువకులను నూజివీడు ఏరియాఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడిన యువకులు శ్రీనివాస్, సాయికిరణ్, ఇమ్రాన్, పవన్,ప్రశాంత్‌లుగా గుర్తించారు.



ప్రమాదంలో చెల్లాచెదురుగా పడిపోయిన యువకులు

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కేసులో పురోగతి

బ్యాంకు ఖాతాల పరిశీలన

కోట్లలో లావాదేవీలు

పాలకొల్లు, మే 17(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వైసీపీ నేతలు మండెల వెంకటరావు, వైవెంకటమురళిపై గత నెల 20న పోలీసులు నమోదు చేసిన కేసులో జిల్లా పోలీసులు పురోగతి సాధించారు. ఇదే కేసులో ఉమ్మడిజిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీతో పాటు ఆయన సోదరుడు యడ్ల నాగేశ్వరరావు లను ఈ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కేసులో ప్రధాన బెట్టింగ్ నిర్వాహకు లుగా గుర్తించారు. ఇటీవలే మొత్తం 10మందిని గుర్తించగా ఏ1గా మండెల వెంకటరావు, ఏ5గా వై.వెంకటమురళీ ఉన్నారు. వీరిని అరెస్టు చేయగా ఏ4గా ఉన్న యడ్ల తాతాజీ, ఏ6గా ఉన్న యడ్ల నాగేశ్వరరావులను అరెస్టు చేసే క్రమంలో ఇద్దరూ ఉన్నత కోర్టు ఆర్డరు తెచ్చుకున్న తర్వాత వీరు పోలీసులకు లొంగిపోయారు. వీరి పోన్లలోని డేటాను, ఇప్పటికే అరెస్టైన వెంకటేష్ సంబంధించిన డేటాను రాబట్టేందుకు పోరెన్సిక్ సైన్సు లేబొరేటరీకు పంపిస్తున్నారు. వీరి నలుగురి బ్యాంకు లావాదేవీలను పరిశీలించగా రూ.23 కోట్లు అక్రమ లావాదేవీలు, అవి కాకుండా యడ్ల తాతాజీ, యడ్ల నాగేశ్వరరావు వారి బంధువుల పేరిట 42 ఆస్తులు గుర్తించారు. లక్కీ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా నిధులను, బెట్టింగ్ సొమ్ములను చలామణిలోకి తీసుకొచ్చే క్రమం లో అనుమానం వ్యక్తమవడంతో ఆదాయపు పన్ను శాఖ పరిశీలిస్తోంది. సంబంధిత బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడానికి ఇప్పటికే ఆయా బ్యాంకులకు లేఖలను పంపించారు. ఏ3, ఏ4 లకు ఎటువంటి ఉద్యోగం లేదని, ఒకవేళ ఏదైనా వ్యాపారాలు చేస్తున్నట్లయితే వాటిపై వచ్చిన ఆదాయానికి ఆస్తులు కూడబెట్టారా, బెట్టింగ్‌ల ద్వారా వచ్చాయా అనే విషయాలు తెలియాల్సి ఉంది. 42ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను సంబం ధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి సేకరించారు.

మోటార్ సైకిలిస్టు మృతి

కొయ్యలగూడెం, మే 17(ఆంధ్రజ్యోతి):రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదంలో బంగారెడ్డిగూడెం కు చెందిన మేడింపూడి సత్యనారాయణ (37) మృతి చెందాడు. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు మృతుడు సత్యనారాయణ శనివారం ఉదయం కొయ్యలగూడెం నుంచి బంగారెడ్డి గూడెం వైపు వెళ్తుండగా బయ్యన్నగూడెం ఇటుకల బట్టీ వద్దకు వచ్చేసరికి మోటార్‌సైకిల్ అదుపు తప్పి పడిపోయాడు. దీంతో మృతుడికి తీవ్రగాయాలయ్యాయి. మృతుడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు ఎస్సై తెలిపారు.

తుని రోడ్డు ప్రమాదంలో తణుకు, పోలవరం వాసుల దుర్మరణం



హర్షిత్ ఆలీ(ఫైల్)

పోలవరం, మే 17(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా తుని సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఒకరు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన వ్యక్తి కాగా మిగతా ఇద్దరు పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన వారాడ సుధీర్ (36), ఏలూరు జిల్లా పోలవరం గ్రామానికి చెందిన హర్షిత్ ఆలీ (32) దుర్మరణం పాలయ్యారు. వీరు రాజమండ్రి అపోలో ఫార్మసీలో పని చేస్తున్నారు. ఆలీకి 15 నెలల క్రితం వివాహమై 6 నెలల పాప ఉన్నది. ఆలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పోలవరం బీసీ కాలనీలో అతని నివాసం వద్ద కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. పోలవరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధితులు విజయనగరంలో కంపెనీ మీటింగ్‌కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది.

టాస్క్‌ల పేరుతో ఆన్‌లైన్ మోసం

నరసాపురం టౌన్, మే 17: పట్టణంలోని 8వ వార్డుకు చెందిన వివాహిత ఆన్‌లైన్‌లో టాస్క్‌లు పేరుతో రూ. 10లక్షలు మోస పోయింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై జయలక్ష్మి వివరాల ప్రకారం ఇన్‌స్టాగ్రాంలో ఇంట్లో ఉంటూ ఉద్యోగం చేసుకుని సంపాదించవచ్చునంటూ అనే రీల్‌ను చూసిందన్నారు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలును కునేందుకు అందులో ఇచ్చిన నెంబర్‌కు ఫోన్ చేసింది. వాళ్లు జాబ్ పేరుతో కొన్ని టాస్క్‌లు పెట్టారు. మేము పెట్టిన పోస్టుకు మీరు లైక్‌లు కొట్టాలని ఇలా కొట్టిన వెంటనే డబ్బులు వస్తాయని నమ్మించారు. ఐదుకు కొంత మొత్తం ముందుగా కట్టాలని చెప్పారు. ఇది నిజమని బాధితురాలు వారు పంపించిన యూపీఐ నెంబర్‌కు రూ.10లక్షలు కట్టింది. టాస్క్‌లు పూర్తి చేస్తున్నా డబ్బులు రాకపోవడంతో బాధితురాలికు అనుమానం వచ్చి నిలదీశారు. మీ సొమ్ము తిరిగి ఇవ్వాలంటే మరో రూ.10లక్షలు చెల్లించాల్సి ఉంటుందని ఇంకా నమ్మించే ప్రయత్నం చేశారు. చివరికి తాను మోసపోయానని బాధితురాలు పోలీసుల్ని ఆశ్రయించింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జయలక్ష్మి తెలిపారు.

ముగ్గురిపై పోక్సో కేసు నమోదు

భీమవరం క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి): ముగ్గురు యువకులపై పోక్సో కేసు నమోదైంది. భీమవరం టూటౌన్ సీఐ జి.కాళీచరణ్ తె లిపిన వివరాల ప్రకారం కాళ్ల మండలంలో ఒక గ్రామానికి చెందిన యువతి (18)ని అదే గ్రామానికి చెందిన బందెల సాలేమ ప్రేమిస్తు న్నానంటూ వెంటపడి లొంగదీసుకున్నాడు. అనంతరం ఫొటోలు, వీడి యోలు తీశాడు. కొంత కాలం తర్వాత ఆ యువతికి గర్భం రావడంతో వివాహం చేసుకోవాలని కోరింది. వివాహం చేసుకోనని, ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే ఫొటోలు, వీడియోలు బయటపెడతానంటూ బెదిరిం చాడు. ఇదిలా ఉండగా సాలేము స్నేహితుడు మొర్ల బాలు కూడా ఫొటోలు, వీడియోలు బయట పెడతానంటూ బ్లాక్‌మెయిల్ చేసి లొంగదీసుకున్నాడు. దీంతో యువతి తల్లిదండ్రులకు విషయం చెప్పి శుక్రవారం రాత్రి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బందెల సాలేము, మొర్ల బాలును, సాలేమును సహకరించిన ప్రవీణ్‌పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

లాకర్‌లో బంగారం మాయం

పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు



బ్యాంకు మేనేజర్‌ను విచారిస్తున్న ఎస్ఐ నాగరాజు

ఆకివీడు, మే 17 (ఆంధ్రజ్యోతి) : ఆకివీడు గ్రామీణ బ్యాంకు లాకర్‌లో దాచుకున్న కొంత బంగారంలో 27 కాసులు మాయమైనట్లు బాధి తురాలు వల్లభనేని శ్రీపూర్ణలక్ష్మి పోలీస్ స్టేష న్‌లో ఫిర్యాదు చేశారు. దీనితో ఎస్ఐ నాగరాజు మేనేజర్‌ను శనివారం విచారించి మీడియాతో మాట్లాడారు. గత ఏప్రిల్ 9న బ్యాంకు లాకర్ లో బంగారం దాచుకున్నారని, ఈ నెల 15న బంగారం నగలు తీసుకోవడానికి ఆమె వెళ్లింద న్నారు. అయితే 27కాసుల నగలు మాయమై నట్లు అనుమానం రావడంతో మేనేజర్‌ను ప్రశ్నించగా తాను మీ దగ్గరే ఉంటుందని త మకు తెలియదని తెలపడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. ఎస్ఐ, మేనేజర్ సీసీ కెమెరాలు పరిశీలించారు. బాధి తురాలిని ప్రశ్నించగా లాకర్ తెరిచే సరికి బాక్సు వంకర్లై ఉందని, తన బంగారం 27 కాసులు మాయమైందని చెబుతున్నారు. విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలి పారు.

అత్త నోట్లో పురుగుల మందు పోసిన అల్లుడు

ఏలూరు క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి) : తన కుమార్తెను ఎందుకు కొడుతున్నావంటూ అల్లుడిని మందలించడంతో ఆగ్రహించిన అల్లుడు పురుగుమందు తెచ్చి అత్తనోట్లో పోశాడు. దీంతో ఆమె ఏలూరు ప్రభుత్వాసు పత్రిలో చేరి చికిత్స పొందుతుంది. బాధి తురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు వన్‌టౌన్ సీఐ జి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్ఐ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏలూరు నల్లజర్ల ప్రాంతానికి చెందిన సజ్జా వెంకట లక్ష్మి తనకుమార్తెను రాజేష్‌కు ఇచ్చి వివాహం చేసింది. కుమార్తెను కొట్టడంతో వెంకట లక్ష్మి తన అల్లుడు అయిన రాజేష్‌ను ప్రశ్నించింది. ఆగ్రహించిన అతను పురుగు మందు తెచ్చి ఆమె నోట్లో పోసి హత్యా యత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న రాజేష్ కోసం గాలింపు చేపట్టారు.

పాడిగేదెలు చోరీ

పెదవేగి, మే 17(ఆంధ్రజ్యోతి) : పెదవేగి మండలం గార్లమడుగు గ్రామానికి చెందిన పర్వతనేని వీరవెంకట సత్యవరప్రసాద్‌కు చెందిన రెండు పాడిగేదెలు చోరీకి గుర య్యాయి. పొలంలో కట్టేసిన ఆ పాడి గేదెలను గుర్తు తెలియని వ్యక్తులు అప హరించు కుపోయారని బాధిత రైతు పెద వేగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడైన వీరవెంకట సత్యవరప్రసాద్ మాట్లాడుతూ అరుదైన జాతి క్రితం రూ.2.50 లక్షలతో రావులపాలెం నుంచి రెండు గేదెలను కొనుగోలు చేసి తీసుకొచ్చాన న్నారు. కాగా రెండు నెలల క్రితం దానిలో ఒక గేదెను రాత్రి సమయంలో ఎత్తుకు పోయారని, ఇప్పుడు మిగిలిన రెండో గేదెను ఎత్తుకుపోయారని బాధిత రైతు ఆవేదనగా చెప్పారు. మొదటి గేదెను ఎత్తుకుపోయిన పుడు పోలీస్ కేసు పెట్టామని, ఇప్పుడు కూడా ఫిర్యాదు చేశా మని ఆయన తెలిపారు. పశువులను గ్రామం సమీపంలోనే పొలాల్లో కట్టి ఉంచుతామని, రాత్రి సమ యంలో ట్రక్కు ఆటోల్లో వచ్చి పశువులను అపహరించుకుపోతున్నారని రైతులు పేర్కొంటున్నారు.

బంగారం దుకాణంలో గుమస్తా చోరీ ?

భీమవరం క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఒక బంగారం దుకాణంలో అందులో పని చేస్తున్న గుమస్తా సుమారు రూ. 30 లక్షల విలువైన బంగారాన్ని దోచుకున్నాడన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతున్నది. చోరీకి గురైన మరుసటి రోజు యజమానికి అనుమానం రావడంతో సీసీ కె మెరాలు తనిఖీ చేయగా ఈ విషయం బట్టబయలైంది. దాంతోపాటుగా గతం నుంచి కూడా ఆ గుమస్తా చోరీ చేస్తున్నాడన్న విషయం సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్టు తెలుస్తోంది. దీనిపై వన్‌టౌన్ పోలీసులను వివరణ కోరగా తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

ఏలూరు అర్బన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు శనివారంతో ముగిశాయి. చివరిరోజున జరిగిన రసాయనశాస్త్రం, వాణిజ్యశాస్త్రం పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 3,856 మంది దరఖాస్తు చేసుకోగా 3,335 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 759మంది దరఖాస్తు చేసుకోగా 674మంది హాజరయ్యారని వివరించారు. బ్రిడ్జికోర్సు పరీక్షలు మినహా మిగతా పరీక్షలన్నీ ముగిశాయన్నారు.

ఏలూరు రైల్వేస్టేషన్ వద్ద చలివేంద్రం ప్రారంభం

ఏలూరు, మే 17(ఆంధ్రజ్యోతి) : జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాల మేరకు ఎక్సైజ్‌శాఖ డీసీ బి.శ్రీలత సూచనలతో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏలూరు రైల్వేస్టేషన్ వద్ద చలివేంద్రాన్ని శనివారం ఎక్సైజ్‌శాఖాధికారులు ప్రారంభించారు. అసిస్టెంట్ కమిషనర్ ప్రభుకుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆనాల ఆవులయ్య, అధికారి అజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏలూరు సీఐ ధనరాజ్ పాల్గొన్నారు.

అధిక రక్తపోటుతో అనర్థాలెన్నో: డీఎంహెచ్‌వో



ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌వో, తదితరులు

ఏలూరు అర్బన్, మే 17(ఆంధ్రజ్యోతి): ప్రపంచ రక్తపోటు దినాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ మాలిని మాట్లాడుతూ ఇంటింటా నిర్వహించిన ఎన్‌సీడీ 3.0 సర్వేలో జిల్లాలో 2,09,456మంది అధిక రక్తపోటుతో వున్నట్టుగా నిర్ధారణ అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజు వ్యాయామం, మంచి ఆహారపు అలవాట్లద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవ చ్చన్నారు. అధిక రక్తపోటును నియంత్రించుకోకుండా తీవ్రతరమైతే గుండె సంబంధిత జబ్బులు, పక్షవాతం, మెదడులో రక్తస్రావం, తదితర అనర్థాలు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ర్యాలీలో ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేంద్రకృష్ణ, డీపీహెచ్ఎన్‌వో డాక్టర్ జ్యోతి, మెడికల్ ఆఫీసర్ గౌతమ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ గోవిందరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నృత్య దర్శకుడు సత్యనారాయణకు సత్కారం


కేవీ సత్యనారాయణను సత్కరిస్తున్న ప్రముఖులు

ఏలూరు రూరల్, మే 17(ఆంధ్రజ్యోతి): ప్రముఖ నృత్య దర్శకుడు కళారత్న కేవీ సత్యనారాయణ ద్వార కాతిరుమల వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు ఆస్థాన విద్వాన్‌గా నియమించిన సందర్భంగా సత్కరించారు. శనివారం ఏలూరు గానుగులపేటలోని ప్రముఖులు పిల్లా హరి నారాయణ, పిల్లా దేవి, గానుగుల పేట శ్రీగౌరిదేవి, ఆలయ సెక్రటరీ తంగేటి వీరమనోమర్, సువ్వాడ సత్యనారాయణ, 35వ డివిజన్ యువ నేతలు సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తంగా చేస్తున్న ఆయనను ద్వారకా తిరుమల ఆస్థాన్ విద్వాన్‌గా నియమించడం జిల్లా ప్రజలకు గర్వకారణమని పలువురు ప్రముఖులు కొనియాడారు.

రేపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

ఉంగుటూరు, మే17(ఆంధ్రజ్యోతి) : ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు నూతన క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధి తెలిపారు. ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభిస్తారని తెలిపారు.

పీహెచ్‌సీల్లో డాక్టర్ల కొరత / రోగులకు తప్పని ఇబ్బందులు



లింగపాలెం పీహెచ్‌సీ

లింగపాలెం, మే 17(ఆంధ్రజ్యోతి): లింగపాలెం మండలంలో ఉన్న లింగపాలెం, కె.గోకవరం పీహెచ్‌సీల్లో డాక్టర్లు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. లింగపాలెంలో ఇద్దరికిగానూ ఒకరు, కె.గోకవరంలో ఇద్దరికిగానూ ఒకరు వేరే చోటుకు వెళ్లగా ప్రస్తుతం ఒక్కొక్కరు మాత్రమే వైద్యసేవలందిస్తున్నారు. ఈ ఆసుపత్రులలో ప్రతిరోజూ సుమారుగా 110 నుంచి 120 మంది వరకు వైద్యంకోసం వస్తూ ఉంటారు. 24 గంటల ఆసుపత్రులలో ఇద్దరు డాక్టర్లు ఉండాలని, కానీ ఒక్కొక్కరే ఉండడంతోపాటు సిబ్బంది కొరత ఉండడంతో ఒక్క వైద్యుడితో రోగులకు సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఆసుపత్రులలో ఉన్న వైద్యులు, సిబ్బంది కొరత సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

దాహం.. దాహం

» నామవరం, మరియమ్మపేటలలో తప్పని అవస్థలు


నామవరంలో కుళాయి వద్ద బిందెలతో పడిగాపులు

చింతలపూడి, మే 17 (ఆంధ్రజ్యోతి) : వేసవి వస్తే మెట్ట గ్రామాల్లో మంచినీటి సమస్యలు ఏర్పడుతుంటాయి. మేనెల వస్తే మరింత తీవ్రంగా ఉంటాయి. మండలంలోని గిరిజన గ్రామమైన నామవరం, ప్రగడవరం పంచాయతీలోని మరియమ్మపేటలలో మంచినీటి సమస్యతో గ్రామస్థులు అల్లాడుతున్నారు. నామవరంలో 20 రోజులుగా మంచినీటి సరఫరా లేక సమస్యను పట్టించుకున్న నాథుడు లేడు. గ్రామంలో రోడ్డు నిర్మాణం కోసం వస్తున్న ట్యాంకర్ల వద్ద కొందరు నీళ్లు పట్టుకోగా మరికొందరు వెంకటాపురం గ్రామం వెళ్లి మంచినీరు తెచ్చుకుంటున్నారు. ఈ గ్రామాల్లో అధిక శాతం గిరిజన లంబాడీలు నివసిస్తుంటారు. అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడంలేదు. పంచాయతీ అధికారులు కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలేదు. మంచినీటి కోసం గ్రామస్థులు అల్లాడుతున్నారు. ఇక ప్రగడవరం మేజర్ పంచాయతీలోని మరియమ్మపేటలో ఇదే పరిస్థితి. పది రోజులుగా మంచినీరు రావడంలేదు. ఇదేమని పంచాయతీ అధికారులు అడిగితే మోటారు కాలిపోయింది మరమ్మతులు చేస్తున్నామని చెబుతున్నారే తప్ప ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలేదు. ఈ పైపులైన్ల విధానం రావడంతో బావులు కనుమరుగయ్యాయి. నామవరం గ్రామస్థుడు ఈ. అశోక్‌కుమార్ మాట్లాడుతూ మా గ్రామానికి ఏ కాలమైనా మంచినీటి కష్టాలు తప్పడం లేదు. అడిగితే మోటారు కాలిపోయిందంటున్నారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.

పడకేసిన 30 పడకల ఆసుపత్రి


పోలవరంలో నిలిచిన 30 పడకల ఆస్పత్రి

పోలవరం, మే 17 (ఆంధ్రజ్యోతి) :పోలవరం ప్రాజెక్టు నిర్మాణానంతరం గిరిజన గ్రామాలు ఇతర మండలాలకు తరలిపోవడంతో ఏలూరు జిల్లాకు పోలవరం చివరి మారుమూల గ్రామంగా మిగిలింది. భారీ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రి లేకపోవడం వల్ల ప్రాజెక్టు నిర్మాణంలో ప్రమాదవశాత్తు గాయపడిని కార్మికులను పోలవరం పరిసర ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్న క్షతగాత్రులను వైద్య సదుపాయాల కోసం రాజమహేంద్రవరం తరలించేవారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి అక్టోబరు 2020లో పోలవరం ప్రభుత్వ సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూ.5.16 కోట్ల నాబార్డు నిధులతో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం ప్రారంభించారు. నాగార్జున కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో నిర్మాణం గత ప్రభుత్వ పాలనలో ప్రారంభించారు. ఈ ఆస్పత్రి నిర్మాణం అక్టోబరు 31 2022 నాటికి పూర్తి కావాల్సి ఉండగా నేటికీ పూర్తికాలేదు. పోలవరంలో ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనంలో 12 పడకలకే పరిమితమై ఉండగా అదనంగా రోగులు వచ్చినా పడకలు లేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. 30 పడకల ఆస్పత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించాలని ప్రజానీకం కోరుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ వైద్యాధికారిని వివరణ కోరగా నిధుల కొరత వల్ల ఆస్పత్రి నిర్మాణం జాప్యం జరుగుతున్నట్లుగా తెలిపారు.


కలెక్టరేట్‌లో ఇంకుడు గుంత నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జేసీ ధాత్రిరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వరరావు


బాదంపూడిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు,అధికారులు.


లింగపాలెంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర

» కలెక్టరేట్‌లో జేసీ ధాత్రిరెడ్డి ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు

ఏలూరు, మే 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతీ మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా ఏలూరు కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జేసీ ధాత్రిరెడ్డి పర్యవేక్షణలో కార్యాలయాల పరిధిలో నుంచి వచ్చే వర్షపునీరు చేరేలా ప్రత్యేకంగా డ్వామా ఆధ్వర్యంలో ఇంకుడుగుంతలు నిర్మాణ పనులను ప్రారంభించారు. మొక్కలు నాటారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో తయారు చేయించిన గ్రీన్ మెన్యూర్‌ను కలెక్టరేట్‌లోని మొక్కలకు వేశారు. పక్షుల కోసం పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో పది చోట్ల నీరు తాగేందుకు వేలాడేదీసేలా పాత్రలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేసీ, డీఆర్వో విశ్వేశ్వరరావు అధికారులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కృపావరం, సెట్వెల్ సీఈవో ప్రభాకర్, డ్వామా పీడీ సుబ్బారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్ : పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో వెన్నా శ్రీలత కోరారు. ఏలూరు రూరల్ మండలం మల్కాపురంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ అంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లను సత్కరించారు.

●జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'బీట్ ద హీట్' అనే నినాదంపై నిర్వహించిన ర్యాలీని మునిసిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత, పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ కేవీ రమణ ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ కె.స్లీవజోజీ, రాష్ట్ర శెట్టి బలిజ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● చింతలపూడి : చింతలపూడి, లింగపాలెం మండలాల్లో జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ పాషా శనివారం పర్యటించారు. రెండు మండలాల రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జిలతో సమావేశమై సమీక్షించారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. చింతలపూడి ఏరియా ఆసుపత్రిలోను, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోను, ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించి మొక్కలు నాటారు.

● లింగపాలెం:మండలంలో అన్ని గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టాలని డీఎల్‌పీవో సుందరి ఆదేశించారు. ఈ సందర్భంగా లింగపాలెంలో ఎంపీడీవో కె.వాణితో కలిసి ఆమె గ్రామంలో పశువుల నీటితొట్టెలు, చెత్తకేంద్రాలు పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండల విస్తరణాధికారి. జేఎం రత్నకుమార్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

●జీలుగుమిల్లి : మండలంలోని పలు పంచాయతీల్లో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల ప్రత్యేక అధికారి డీఎల్‌పీవో మహ్మద్‌రజావుల్లా ఆధ్వర్యంలో సంపద తయారీ కేంద్రాల వద్ద చెత్త నుంచి సంపద ఉత్పత్తిపై ప్రజల్లో ఆయా పంచాయతీల కార్యదర్శులు అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. జీలుగుమిల్లి పీహెచ్‌సీ వద్ద జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, సర్పంచ్ చిర్రి జగదాంబ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

● బుట్టాయగూడెం: కేఆర్‌పురం ఐటీడీఏ కార్యాలయంలో శనివారం ప్రాజెక్టు ఆఫీసర్ కె.రాములు నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని కార్యాల య అధికారులకు, సిబ్బందికి పీవో వివరించారు. సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

● టి.నరసాపురం : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఎంపీడీవో జి.మణికుమారి తెలిపారు. శనివారం మాజీ జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావు ఆధ్వర్యంలో రాజుపోతేపల్లి ఉపాధి పనిప్రదేశంలో, మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాజుపోతేపల్లి మాజీ జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతి రావు, బొంతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● ఉంగుటూరు : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా బాదంపూడిలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ కంకట పద్మలీల, ఎంపీడీవో జి.రాజ్‌మనోజ్, డీసీఆర్‌పీ ప్రసంగి రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాల వేసి స్వచ్ఛ-ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆరుగురు పారిశుధ్య కార్మికులను సత్కరించారు.

సారా విక్రయాలు మానేస్తే ఉపాధి కల్పిస్తాం

» ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య

ద్వారకాతిరుమల, మే 17(ఆంధ్రజ్యోతి): సారా అమ్మకాలు మానేసిన వ్యక్తులకు ప్రత్యామ్నా ఉపాధి కల్పిస్తామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.ఆవులయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సారా తయారీ చేసే ఎనిమిది గ్రామాల్లో 71 మందిని గుర్తించామన్నారు. వీరితో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశామని వారి అర్హత మేరకు రుణసౌకర్యం కల్పించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఎక్సైజ్ సీఐ బి.సత్యనారాయణ, ఎంపీడీవో పీవీవీ ప్రకాశ్, తహసీల్దార్ జేవీ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

ఏలూరుసిటీ, మే 17(ఆంధ్రజ్యోతి): ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం జడ్పీ కార్యాలయంలో పలు పనుల నిమిత్తం నిత్యం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జడ్పీ సీఈవో కె.భీమేశ్వర్, జిల్లా పరిషత్ ఏవోలు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'నేడు మినీ మహానాడు విజయవంతం చేయాలి'

లింగపాలెం, మే 16(ఆంధ్రజ్యోతి): లింగపాలెంలో ఆదివారం నిర్వహించే మినీ మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు గరిమళ్ల చలపతిరావు పిలుపునిచ్చారు. శనివారం లింగపాలెంలో ఎంఆర్ వేబ్రిడ్జి వద్ద నియోజకవర్గ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల ఆదివారం లింగపాలెంలో జరిగే మినీ మహానాడుకు నియోజకవర్గంలో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని కోరారు. కార్యక్రమానికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

20వ రోజుకు సీహెచ్‌వోల సమ్మె

ఏలూరు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): సీహెచ్‌వోలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏపీ సీహెచ్‌వో ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరింది. దీనిలో భాగంగా ఉద్యోగులు ర్యాలీగా బయలుదేరి స్థానిక పాతబస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సిద్దయ్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలోని ఎన్‌హెచ్‌ఎం కింద సీహెచ్‌వోలుగా పని చేస్తున్నా రెండేళ్లగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఆరేళ్ళు దాటిన సిహెచ్‌వోలను క్రమబద్ధీకరించాలని, ప్రతి ఏడాది 5శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామన్నారు.

నకిలీ కార్మిక శాఖ అధికారుల ఆగడాలు అరికట్టాలి

ఏలూరుకార్పొరేషన్, మే 17(ఆంధ్రజ్యోతి): నగరంలో స్వయం ఉపాధి పొందుతున్న చిన్నచిన్న వ్యాపారులపై కార్మిక శాఖ అధికారులమని లేబర్ లైసెన్సులు రెన్యూవల్ చేయించుకోవాలని, లేబర్ సర్టిఫికెట్‌లు, టెక్నికల్ సర్టిఫికెట్‌లు తీసుకోవాలని కొంతమంది నకిలీ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, బళ్ళ కనకదుర్గారావు, మహిళా సమాఖ్య నగర ఉపాధ్యక్షురాలు గొర్లి స్వాతి, ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

భూగర్భ జలాన్ని సంరక్షించుకుందాం

పెదవేగి, మే 17(ఆంధ్రజ్యోతి): అడుగంటుతున్న భూగర్భజలాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని పెదవేగి గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి అన్నారు. శనివారం మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టారు. పెదవేగి అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్మించిన ఇంకుడు గుంతలను పెదపాడు సీడీపీవో కె.విజయలక్ష్మితో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ వర్షపునీటిని ఒడిసి పట్టుకుని, భూమిలోకి ఇంకేలా చేస్తే అడుగంటుతున్న భూగర్భ జలసంపదను కాపాడుకునే వీలుంటుందన్నారు. ఐసీడీఎస్ పెదవేగి సెక్టారు సూపర్‌వైజర్ సీహెచ్.పార్వతి, గ్రామ కార్యదర్శి కేవీ.ప్రసాద్, మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం.జ్యోతి, వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఏఎన్‌ఎం మౌనిక, అంగన్‌వాడీలు అనూరాధ, మల్లిక పాల్గొన్నారు.



మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే చంటి.. పార్థసారథిని సన్మానిస్తున్న గన్ని

ఘనంగా ఏఎంసీ చైర్మన్ పార్థసారథి ప్రమాణ స్వీకారం

ఏలూరు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి) : ఆసియాలోనే అతి పెద్దదైన ఏలూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి, మిగిలిన మార్కెట్ యార్డులకు దిక్సూచిలా నిలపాలని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆకాంక్షించారు. శనివారం మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. చైర్మన్‌గా మామిళ్ళపల్లి పార్థసారథి, వైస్ చైర్మన్‌గా నడపన సూర్యకుమారి, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే చంటి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రైతు బిడ్డగా రైతుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉన్న పార్థసారథిని ఏఎంసీ చైర్మన్‌గా నియమితులు కావడం శుభపరిణామమన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ సమర్థులైన పార్థసారథిని ఏఎంసీ చైర్మన్‌గా నియమించడం హర్షణీయమన్నారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ తనపై పూర్తి విశ్వాసం ఉంచి యార్డు చైర్మన్‌గా నియమించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బడేటి చంటిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విక్రమ్‌కిషోర్, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్లు వందనాల దుర్గాభావాని, పప్పు ఉమామహేశ్వరావు, కోఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీనరేష్, నారా శేషు, పలువురు కార్పొరేటర్లు, పార్టీల నాయకులు, యార్డు సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో తిరంగా యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, నాయకులు

జంగారెడ్డిగూడెంలో తిరంగా యాత్ర

జంగారెడ్డిగూడెం,మే 17(ఆంధ్రజ్యోతి): దేశం గర్వించే విధంగా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన త్రివిధ దళాలకు మద్దతుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం రాత్రి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం పట్టణంలో తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. జోరువానలో ఏలూరు రోడ్డు, అశ్వారావుపేట రోడ్డు, బుట్టాయగూడెం రోడ్డు మూడు వైపుల నుంచి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక బోసుబొమ్మ సెంటర్‌కు చేరుకుని మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు రావూరి కృష్ణ, సాయిల సత్యనారాయణ, నాయకులు మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, కొండ్రెడ్డి కిషోర్, చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, నంబూరి రామచంద్రరాజు, చెరుకూరి శ్రీధర్, రాజాన పండు, కొప్పాక శ్రీనివాసరావు, వలవల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతిస్వామికి లక్ష మల్లెలతో అర్చన

ఏలూరుకార్పొరేషన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : సంకటహర చతుర్ధి సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక సత్రంపాడులోని శ్రీ లక్ష్మీగణపతి స్వామి ఆలయంలో భక్తులు సామూహికంగా లక్ష మల్లెలతో స్వామివారికి అర్చనలు జరిపారు. ఆలయ అర్చకులు రెండుచింతల రాఘవేంద్రశర్మ భక్తులతో విశేష పూజలు జరిపించారు. భక్తులు స్వామివారి సన్నిధిలో గరికతో అర్చన జరిపి బెల్లం నివేదనలు సమర్పించారు. గణనాథ స్తోత్రాలను పఠించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్.చిననాగేశ్వరరావు, సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

ముస్లిం విద్యార్థులకు ఇస్లామిక్ సమ్మర్ క్యాంపు

జంగారెడ్డిగూడెం,మే 17 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవుల్లో ముస్లిం విద్యార్థులు సమయాన్ని సెల్ ఫోన్లు, టీవీలతో గడుపుతూ వృథా చేయకుండా నైతిక విలువలు నేర్పే ఇస్లాం ఆరాధనలు, ప్రార్థనలు నేర్చుకోవాలని బిలాల్ మసీదు అధ్యక్షుడు షేక్ యాకూబ్ సూచించారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని రహమాన్ మసీదులో ఇస్లామిక్ సమ్మర్ క్యాంపు నిర్వహించారు. షేక్ యాకూబ్ ఆర్థిక సహకారంతో పలు విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అబుబాకర్ బేగ్ జమీయతే అహలే హదీస్ జిల్లా అధ్యక్షుడు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.


ముత్యాలస్వామిని అభినందిస్తున్న గన్ని

నిడమర్రు మండల టీడీపీ అధ్యక్షుడిగా ముత్యాలస్వామి

నిడమర్రు, మే 17 (ఆంధ్రజ్యోతి) : నిడమర్రు మండల టీడీపీ అధ్యక్షుడిగా ముత్యాల స్వామి ఎన్నికయ్యారు. ఏపీ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో మండలంలోని 16 గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్త లు ఏకగ్రీవంగా ముత్యాల వెంకటేశ్వరరావు (స్వామి)ని ఎన్నుకున్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పొట్నూరి సింహచలంను ఎన్నుకున్నారు. పార్టీ నాయకులు కరణం పెద్దిరాజు, పుల్లయ్యనాయుడు, పొత్తూరి నరసింహరాజు, ఈపూరి సత్యనారాయణ, సత్తినీడి నాని, అంబళ్ల భాస్కరరావు, పోశింశెట్టి రామ్మూర్తి, పైడికొండల శివాజీ, అడ్డాడ రఘు తదితరులు పాల్గొన్నారు.

'భీమడోలు' అధ్యక్షుడిగా పెద్దిరాజు

భీమడోలు, మే 17(ఆంధ్రజ్యోతి): భీమడోలు మండల టీడీపీ అధ్యక్షుడిగా కరణం పెద్దిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం భీమడోలు క్యాంపు కార్యాలయంలో జరిగిన మండల టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శిగా అడ్డగర్ల వెంకటరత్నంను ఎన్నుకున్నారు.

మూడోరోజుకు గిరిజనుల దీక్షలు

బుట్టాయగూడెం, మే 17(ఆంధ్రజ్యోతి): షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని, ఏజెన్సీకి ప్రత్యేక డీఎస్సీని ప్రకటించాలని కోరుతూ ఏపీ ఆదివాసీ జాయింట్ యాక్షన్ పిలుపులో భాగంగా గిరిజనులు చేపట్టిన రిలే దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సర్పంచ్‌లు కుంజా వెంకటేశ్వరరావు, మాల్చి వెంకన్నబాబు, తెల్లం వెంకమ్మ, ఉయికె బుజ్జి, జోడి సత్యదుర్గాప్రసాద్, తెల్లం రాముడు, తాటి సీత, తెల్లం జయమ్మ, పోడియం లక్ష్మి, రవ్వ చంద్రకళ, మడకం రామలక్ష్మి పాల్గొన్నారు. దీక్షలను ఏటీపీ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు ప్రారంభించారు. కోటం లక్ష్మణరావు, మొడియం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడిగా సుబ్బారావు

దెందులూరు, మే 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడిగా మేదినరావుపాలెం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేతల సుబ్బారావును నియమించామని పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో దెందులూరు నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని సుబ్బారావుకు అందజేశారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని ప్రజావ్యతిరేక విధానాలపై పార్టీ తరపున నూతన మండల అధ్యక్షుడు ప్రజల్లో నిత్యం ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ దెందులూరు మండల కార్యక్తలు పాల్గొన్నారు.

'బ్యాంక్ అధికారితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం'

బుట్టాయగూడెం, మే 17(ఆంధ్రజ్యోతి): గాడిదబోరు గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు బ్యాంకు ఖాతాల నుంచి వాడని డబ్బుకు వడ్డీ వసూలు చేస్తున్న విషయాన్ని సోమవారం బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడి పరిష్కరిస్తామని వెలుగు ఏపీఎం పద్మావతి తెలిపారు. వాడని సొమ్ముకు వడ్డీ వసూలు చేస్తున్నారని తమకు న్యాయం చేయాలంటూ శుక్రవారం మహిళలు ఎంపీడీవోను కలిసి వేడుకోవడం తెలిసిందే. శనివారం ఏపీఎం గ్రామానికి వెళ్లి ఇదే విషయంపై మహిళలతో మాట్లాడారు. ఒక్కో ఖాతా నుంచి వడ్డీ రూపంలో రూ.77 వేలను జమ చేసుకున్నారని తమకు న్యాయం చేయాలని కోరారు.

క్రీడా పరికరాల పంపిణీ

ఏలూరు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి) : చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అటవీశాఖ మాజీ డైరెక్టర్ పళ్నెం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఏలూరు శనివారపుపేటలో ఉన్న వసతి గృహంలో కొమ్మిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గృహంలో ఉన్న బాలురకు క్రీడా పరికరాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే సేవా కార్యక్రమాలను కొమ్మిని ఫౌండేషన్ నిర్వహిస్తున్నారన్నారు. ఫౌండేషన్ నిర్వాహకుడు కొమ్మిని అనిల్, ఉపాధ్యక్షులు కొమ్మిని వర్షిత్, జార్జీ, చెట్టుమాల జీవన్, యశ్వంత్‌రెడ్డి, జస్వంత్‌గౌడ్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టిసీమ కల్యాణ వేంకటేశ్వరస్వామికి పూజలు

పోలవరం మే 17(ఆంధ్రజ్యోతి): పట్టిసీమ సుదర్శన కల్యాణ వేంకటేశ్వరస్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలవరం, గోపాలపురం, తాళ్ళపూడి మండలాల నుంచి మహిళలు అధికసంఖ్యలో కాలినడకన ఆలయానికి చేరుకుని తొమ్మిది శనివారాల మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారు పులిహోర ప్రసాదం అందించారు. అర్చకుడు వెంకట్రామశర్మ మాట్లాడుతూ ప్రతి శనివారం భక్తులకు అన్నదానం నిర్వహించేవారని రెండు వారాలుగా దాతలు ముందుకు రాకపోవడం వల్ల అన్నదానం నిర్వహించలేక పోతున్నామన్నారు.

22న హనుమాన్ శోభయాత్ర

కైకలూరు, మే 17(ఆంధ్రజ్యోతి): ఈ నెల 22వ తేదిన హనుమాన్ జయంతి సందర్భంగా కైకలూరులో శ్రీహనుమాన్ శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 4గంటలకు మండలంలోని వింజరం గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి కైకలూరు మార్కెట్‌యార్డ్ మీదుగా ఆటపాకలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు భక్తిపూర్వక బైక్ ర్యాలీ నిర్వహిస్తామని, భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మంత్రి పార్థసారధి చాట్రాయి రాక

చాట్రాయి, మే 17(ఆంధ్రజ్యోతి): చాట్రాయిలో 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగే తిరంగా రన్ ర్యాలీలో గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొంటారని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి తెలిపారు. అన్ని గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, అధికారులు సిబ్బంది, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలని బసవారెడ్డి విజ్ఞప్తి చేశారు.



సింగరాయపాలెం - భీమవరం స్టేట్ హైవేలో కొరగుంటపాలెం వద్ద వంగిన తాడి చెట్టు

పడిందో ప్రమాదమే

భయపెడుతున్న తాడిచెట్టు

ముదినేపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): రోడ్ల వెంబడి చెట్లు మొదళ్ళ బలహీనమై ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఉంటుంది. ఇదే తరహాలో ముదినేపల్లి మండలంలోని సింగరాయపాలెం - భీమవరం స్టేట్ హైవేలో చిన్నపాటి గాలులకు సైతం చెట్లు కూలిపోయి రోడ్లపై పడిపోవటం పరిపాటి అయింది. సింగరాయపాలెం నుంచి బొమ్మినంపాడు వరకు గాలులు వీచిన ప్రతీసారి రోడ్డు వెంబడి చెట్లు పడిపోతూనే ఉన్నాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతూనే ఉంది. తాజాగా కొరగుంటపాలెం సమీపంలో ఓ తాడి చెట్టు మొదలు సగభాగం విరిగిపోగా, ఏ సమయంలో కూలుతుందోనన్న భయం కలుగుతున్నది. జన సంచారం ఉన్నప్పుడు కూలితే ప్రాణ నష్టం జరుగవచ్చు. గ్రామ పంచాయతీ అధికారులు ఈ చెట్లు కూలకముందే తొలగిస్తే మంచిది. పక్కనే మరో చెట్టు కూడ ఒరిగి ఉంది.

వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

ముదినేపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం చేవూరు గ్రామంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో స్వామి వార్షిక కల్యాణం శనివారం వైభవంగా జరిగింది. దేవస్థానం ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చకులు కొండమాచార్యులు, చిదంబరేశ్వరరావు స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. సర్పంచ్ వల్లభనేని లక్ష్మీతోపాటు భక్తులు కల్యాణాన్ని తిలకించారు.

రైతులకు సబ్సిడీపై కిసాన్ డ్రోన్స్



మండవల్లిలో సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ వెంకటరమణ

మండవల్లి మే 17(ఆంధ్రజ్యోతి): ఆధునిక పరిజ్ఞానంతో రూపొందించిన కిసాన్ డ్రోన్స్‌ను రైతులకు ప్రభుత్వం 80శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు జి. వెంకటమణి తెలిపారు. మండవల్లి వ్యవసాయశాఖలో శనివారం ఆమె రైతులకు కిసాన్ డ్రోన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు గ్రూపులుగా ఏర్పడితే ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుందన్నారు. చదువుకున్న రైతులకు కిసాన్ డ్రోన్స్‌పై శిక్షణ కూడా ఇస్తుందని ఆమె తెలిపారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నూజివీడు టౌన్,మే 17 (ఆంధ్రజ్యోతి):నూజివీడు డిఏఆర్ కళాశాల 2007-09 ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి అధ్యాపకులు డాక్టర్ సోమశేఖర్‌రావు, డాక్టర్ రమణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుబ్బలక్ష్మి, రవికుమార్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు.

వడదెబ్బ నివారణపై అవగాహన



గోనెపాడులో కూలీలతో మాట్లాడుతున్న వైద్యాధికారి శ్రీనివాస్

కైకలూరు, మే 17 (ఆంధ్రజ్యోతి):వేసవిలో ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని కైకలూరు సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్ ఎ. శ్రీనివాసరావు అన్నారు. శనివారం కైకలూరు మండలం గోపవరంలో ఉపాధి కూలీలకు వడదెబ్బ నివా రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే కైకలూరు ప్రభుత్వాసుపత్రికి వచ్చిన రోగులకు వేసవి ఎండ నుంచి ఎలా కాపాడుకోవాలనే దానిపై వివరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ కూలీలు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని, మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఎండతీవ్రత పెరిగే సమయానికే పనులు విరమించుకోవాలన్నారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

చాట్రాయి: చాట్రాయిలో శనివారం వడగాడ్పులపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున 11 గంటల లోపు పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్ళవలసి వస్తే గొడుగు తీసుకువెళ్ళాలని, మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ దామెర ఉష ప్రసాదబాబు, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

కలిదిండి: వడగాడ్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో కొండలరావు, తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కలిదిండిలో ఉపాధి కూలీలకు వడగాడ్పులపై అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో చెత్త చెదారం తొలగించి శుభ్రపర్చారు. తాడినాడలో రోడ్లు, డ్రెయిన్లు, డోర్ టూ డోర్ చెత్త నిర్వహణలో ఉత్తమ పంచాయతీగా నిలిపిన సర్పంచ్ తాడి శ్రీనివాసరావు, కార్యదర్శి నశ్రీన్ బేగంను ఎంపీడీవో సత్కరించారు.

చలివేంద్రం ప్రారంభం

చాట్రాయి, మే 17(ఆంధ్రజ్యోతి): చాట్రాయి గ్రామ సచివాలయంలో తాగునీటి చలివేంద్రాన్ని శనివారం ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ దామెర ఉష ప్రసాదబాబు ప్రారంభించారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు దాహార్తితో ఇబ్బంది పడకూడదని చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.



వర్షం వస్తే ఇంతే..

ముదినేపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం పెయ్యేరు వైఎస్ఆర్ కాలనీలో డ్రెయినేజీ సమస్య రోజు రోజుకీ జఠిలమవుతున్నది. చినుకు పడితే చాలు కాలనీ రోడ్లపై నీరు నిలిచే ఉంటుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ కాలనీ రోడ్లు జలమయం కాగా, మురుగునీరు, వర్షపు నీరు ఏకమై దుర్వాసన వెదజల్లుతున్నది. ఆ కలుషిత నీటిలోనే కాలనీ వాసులు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పక్కా డ్రెయిన్ల నిర్మాణం జరగకపోవటం, మురుగు నీరు కాలనీ నుంచి బయటికి వెళ్లే మార్గం లేకపోవటంతో కాలనీ వాసులను డ్రెయినేజీ సమస్య వెంటాడుతూనే ఉంది.

స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

నూజివీడు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాగమురళి



ఎం.వి.ఐ నాగమురళి

నూజివీడు, మే 17 (ఆంధ్రజ్యోతి):నూజివీడు ప్రాంతీయ రవాణాశాఖ పరిధిలో 120 ప్రైవేట్ పాఠశాల బస్సులు ఉన్నాయని, వచ్చే విద్యాసంవత్సరంలో స్కూల్ బస్సులను నడపాలంటే ఆర్టీఏ అధికారుల నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని నూజివీడు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాగమురళి తెలిపారు. శనివారం విలేకరుతో మాట్లాడుతూ బస్సుల్లో మెడికల్ కిట్, డ్రైవర్, క్లీనర్, ఫైర్ సర్టిఫికెట్, బస్సు తిరిగే రూట్‌మ్యాప్ ఖచ్చితంగా ఉండాలన్నారు. బస్సు ఎడమవైపు ముందు భాగంలో యాజమాన్యం వివరాలు పొందు పరచాలన్నారు. బస్సు బయల్దేరే సమయం, ఆగే స్థలాలు, రూట్ ప్లాన్ బస్సుల్లో ఖచ్చితంగా ఉండా లి. విద్యార్థుల సంఖ్య, వారి వివరాలు ఉండాల న్నారు. డ్రైవర్‌కు కనీసం ఐదు సంవత్సరాలు అనుభవం, ఆరోగ్యం ఉండాలని తెలిపారు. ప్రతి నెల బస్సు కండీషన్‌ను యాజమాన్యం, పేరెంట్స్ కమిటీ తనిఖీ చేయాలని తెలుపుతూ బస్సులో ఫిర్యాదుల పుస్తకంతో పాటు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలన్నారు. డ్రైవర్, అటెండర్ యూనిఫాం ధరించాలి. బస్సు డ్రైవర్లు రవాణాశాఖ నిర్వహించే శిక్షణ తరగతులకు హాజరు కావాలని, ప్రతి వాహనాన్ని పరిశీలించిన తరువాత అన్ని సక్రమంగా ఉంటేనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోగా బస్సుల ఫిట్‌నెస్ పొందాలని ఆయన స్పష్టం చేశారు.





నూజివీడులో మొక్క నాటుతున్న సబ్‌కలెక్టర్ స్మరణ్‌రాజ్... ఈదరలో మొక్కలు నాటుతున్న డా.మంజుల దేవి.. చాట్రాయిలో సర్పంచ్ ఉషను సన్మానిస్తున్న ఎంపీడీవో

పరిశుభ్రత పాటిస్తూ పచ్చదనం కాపాడాలి: సబ్ కలెక్టర్

నూజివీడు టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): పరిశుభ్రతను పాటిస్తూ పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని నూజివీడు సబ్‌కలెక్టర్ స్మరణ్‌రాజ్ అన్నారు. నూజివీడు పట్టణంలో స్వచ్ఛఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 3వ శనివారం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ పచ్చదనాన్ని పెంచేలా ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా నూజివీడు ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ ఎ.మస్తానయ్య మొక్కలను నాటడంతో పాటు పక్షులకు తాగునీరు, ఆహారాన్ని అందించేలా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు.

ఆగిరిపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర

ఆగిరిపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి):ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో బి.ఆనంద్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య శిబిరాలు, చలివేంద్రాలు, పశువుల నీటి తొట్టెలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన సదస్సు నిర్వహించారు. సగ్గూరు పీహెచ్‌సీలో డా.సంధ్యా ప్రియదర్శిని ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర నిర్వహించారు. ఈదర పీహెచ్‌సీలో డా. మంజుల దేవి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్ర తపై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు.

సర్పంచ్, కార్యదర్శికి సన్మానం

చాట్రాయి, మే 17(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు అమలులో మండలంలో ఉత్తమంగా నిలిచిన చాట్రాయి సర్పంచ్ దామెర ఉష ప్రసాదబాబు, పంచాయతీ కార్యదర్శి ఎంవీఎస్ నాగరాజు, ఉప సర్పంచ్ చుండూరు ఆదియ్యలను శనివారం ఎంపీడీవో విజయలక్ష్మి ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో ఇంటింటికి తడి పొడి చెత్త సేకరణ, పారిశుధ్య కార్యక్రమాలు అమలులో మంచి ఫలితాలు సాధిస్తున్న గ్రామ పంచాయతీని ఎంపిక చెయ్యాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు చాట్రాయిని ఎంపిక చేసినట్లు ఎంపీడీవో చెప్పారు. ఇళ్ల నుంచి వచ్చే చెత్తను ఎక్కడపడితే అక్కడ పారబోయవద్దని, ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలో కానీ, వీధుల్లో ఏర్పాటు చేసిన కుండీలలో వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, హెచ్‌వీ జానకి, ఎంఎస్‌కె చంద్రకళ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులపై ఫిర్యాదు

ముదినేపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): వివాహ సమయంలో కట్నంగా ఇచ్చిన పొలం అమ్మి సొమ్ములు తెమ్మని ఓ వివాహితను భర్త, అత్త వేధింపులకు గురి చేస్తున్న సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం ముదినేపల్లి మండలం కాకరవాడ గ్రామానికి చెందిన నాగ విమలకు, అదే గ్రామానికి చెందిన సమీప బంధువైన ఈడే బాలాజీకి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో నాగ విమలకు పుట్టింటి వారు 25 సెంట్ల పొలం, కొంత నగదు కట్నంగా ఇచ్చారు. వారికి ఇద్దరు పిల్లలు. సింగరాయపాలెంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో చేస్తున్న ఉద్యోగం మానేసి కొంతకాలంగా బాలాజీ ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ పరిస్థితుల్లో పెళ్లి సమయంలో పుట్టింటి వారు ఇచ్చిన 25 సెంట్ల పొలం అమ్మి సొమ్ములు తీసుకురమ్మని విమలను భర్తతోపాటు అత్త ఒత్తిడి చేస్తూ ఇబ్బందులు పెట్టడం ప్రారంభించారు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య గొడవలు పెరిగాయి. గ్రామంలోని పెద్ద మనుషులు చెప్పినా ఫలితం కనిపించని పరిస్థితుల్లో శనివారం ఆమె ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి ఎస్ఐ వీఎస్.వీరభద్రరావు దర్యాప్తు చేస్తున్నారు.

ఆవిరైన పుట్టినరోజు వేడుకల ఆనందం

ఆటోను ఢీకొన్న లారీ.. ఒకరి మృతి.. ఐదుగురికి గాయాలు



సంఘటనా స్థలంలో దృశ్యం

నూజివీడు టౌన్, మే 17 (ఆంధ్ర జ్యోతి):అప్పటి దాకా పుట్టినరోజు వేడుకల్లో ఆనందంగా గడిపిన యువకులు తిరుగు ప్రయాణంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదం బారిన పడ్డారు. నూజివీడులో బర్త్‌డే ఫంక్షన్‌కు హాజరయ్యేం దుకు వెళ్ళిన ఆరుగురు స్నేహితులు నూజివీడు నుంచి ఆటోలో తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న ఆటోను వెంకటాద్రిపురం వద్ద లారీ బలంగా ఢీ కొట్టింది. దీంతో హనుమంతులగూడెంకు చెందిన మంతెన అజయ్‌కుమార్(28) లారీ చక్రాల కింద పడి సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. మరో ఐదుగురు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. తీవ్రంగా గాయపడిన యువకులను నూజివీడు ఏరియాఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడిన యువకులు శ్రీనివాస్, సాయికిరణ్, ఇమ్రాన్, పవన్‌ప్రశాంత్‌లుగా గుర్తించారు.

క్రికెట్ విజేత: గుర్వాయిపాలెం జట్టు



ముదినేపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): దేవపూడి గ్రామంలో 20 రోజులుగా సీఎం అండ్ డిఆర్ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో జరుగుతున్న కైకలూరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ టోర్నమెంట్స్‌లో సుమారు 30 టీమ్‌లు పాల్గొనగా, గుర్వాయిపాలెం టీమ్ ప్రథమ స్థానం సాధించింది. ఆవకూరు, అప్పారావుపేట టీమ్‌లు ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించాయి. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా అప్పారావుపేట టీమ్‌కు చెందిన రఘు, బెస్ట్ బౌలర్‌గా ఆవకూరు టీమ్‌కు చెందిన సందీప్ ఎంపికయ్యారు. విజేతలకు దేవపూడి సర్పంచ్ దాసరి కాశీ అన్నపూర్ణ, దాసరి పాండురంగ విఠల్, నీటి సంఘం అధ్యక్షుడు పోసిన పాండురంగారావు, జనసేన మండల కన్వీనర్ వీరంకి వెంకటేశ్వరరావు, మైనేని మహేంద్ర నగదు బహుమతులను, షీల్డులను అందజేశారు. ప్రధాన నిర్వాహకులు దాసరి రమేష్, గోపాల్‌తోపాటు పోటీల కమిటీ సభ్యులు గూడవల్లి నాగముసలయ్య, మట్లపూడి వంశీ, ఆలపాటి రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వాటర్ ప్యూరిఫైర్ అందజేత

ఆగిరిపల్లి, మే 17 (ఆంధ్ర జ్యోతి):ఆగిరిపల్లి ప్రభుత్వ ఆస్పత్రి కి ఆగిరిపల్లి వాసవీ మహిళా మం డలి సభ్యులు 20వేల రూపాయల విలువగల వాటర్ ప్యూరిఫైర్‌ను అందించారు. వాసవీ మహి ళా మండలి గౌరవ అధ్యక్షురాలు లక్ష్మి భవానీ అందజేశారు.

రేపు కైకలూరు వైస్ ఎంపీపీ ఉప ఎన్నిక

కైకలూరు, మే 17(ఆంధ్రజ్యోతి): కైకలూరు వైస్ ఎంపీపీ ఉప ఎన్నిక ఈ నెల 19న జరగనున్నట్లు ఎండీవో ఆర్.ఫణీంద్ర తెలిపారు. కైకలూరు 4వ ఎంపీటీసీ సెగ్మెంట్ సభ్యుడు, వైస్ ఎంపీపీ ఎండీ జహీర్ మార్చి 26వ తేదీన వైస్‌ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం వైస్‌ఎంపీపీ ఎన్నికను నిర్వహిస్తున్నారు. కైకలూరు మండలంలో 22మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా ఒకరు మృతి చెందగా 21మంది సభ్యులున్నారు. వీరిలో ఒకరు తెలుగుదేశంపార్టీ నుంచి గెలుపొందగా మరో 9మంది గత సార్వత్రిక ఎన్నికల ముందు తరువాత కూటమి పార్టీలో చేరారు. దీంతో కూటమికి 10మంది సభ్యులున్నారు. ఇప్పటివరకు ఇరుపార్టీలకు సరిసమానంగా ఎంపీటీసీ సభ్యులున్నట్లు సమాచారం. అయితే మార్చి 29న జరిగిన రెండోవ వైస్‌ఎంపీపీ ఉప ఎన్నికలో జనసేనపార్టీకి చెందిన మంగినేని రామకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. అయితే ఈ వైస్‌ఎంపీపీ ఎన్నికకు వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు ఎవ్వరూ హాజరు కాలేదు. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికలో మళ్ళీ కూటమి విజయం సాధిస్తుందని టీడీపీ నేతలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కూటమి నేతలు ఎంపీటీసీ సభ్యులతో చర్చలు జరిపారు. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనల మేరకు సంఖ్యాబలాన్ని తగ్గకుండా నేతలు ప్రయత్నం చేయడమే గాక ఏకగ్రీవంగా జరిగేలా చూస్తున్నారు.

టీటీడీకి కూరగాయలు వితరణ



టీటీడీకి ప్రత్యేక వాహనంలో వెళుతున్న కూరగాయలు

నూజివీడు టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం వెంగమాంబ అన్నదాన సత్రానికి నూజివీడు రైతులు కూరగాయలను వితర ణగా అందించారు. నూజివీడుకు చెందిన నక్కా సత్యనారాయణ నేతృత్వ ంలో రైతులు తిరుమల తిరుపతి దేవస్థానంకు 13 టన్నుల కూరగాయలను ద్వారకాతిరుమలకు మరో నాలుగుటన్నుల కూరగాయలను వితరణగా అందించారు. నూజివీడు వెంకటాచలస్వామి దేవస్థానం నుంచి టీటీడీ ప్రత్యేక వాహనంలో శనివారం టీటీడీకి కూరగాయలు తరలివెళ్ళాయి.

వేసవిలో స్వీయ రక్షణ అవసరం

ముదినేపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ప్రజలు స్వీయ రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ కైకలూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు కోరారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం ముదినేపల్లి మండలం వడాలిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మండల టీడీపీ ఉపాధ్యక్షులు యర్రా రాంబాబు, జనసేన నాయకుడు బాసినశెట్టి కిషోర్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్, వీఆర్వో పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475

రైతులు పంట కుంటల నిర్మాణాలు చేయాలి



గోపవరంలో పంటకుంటను పరిశీలిస్తున్న ఏపీవో రోజ్‌లీలా

ముసునూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాల పెరుగదలకు ఉపయుక్తంగా ఉండే పంట కుంటల నిర్మాణాలకు రైతులు సహకరించాలని ఏపీవో రోజ్‌లీలా కోరారు. శనివారం మండల పరిధిలోని గోపవరంలో నిర్మాణం పూర్తయిన పంట కుంట, ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. కూలీల మస్టర్ రికార్డులను తనిఖీ చేశారు. భూమిపై పడిన ప్రతి నీటి బొట్టును భూమిలోకి పంపి భూగర్భజలాల పరిరక్షణకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పంట కుంటల నిర్మాణాలకు రైతులు ముందుకు రావాలని ఏపీవో కోరారు. నిబంధనల ప్రకారం పనులు జరగాలని, కొలతల ప్రకారం చేసిన పనికి మాత్రమే నగదు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కపల్లి టీడీపీ అధ్యక్షుడిగా సత్యనారాయణ

ముసునూరు, మే 17 (ఆంధ్రజ్యోతి) మండలంలోని చెక్కపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడి ఎన్నిక ఎట్టకేలకు ఏకగ్రీవమైంది. నూతన అధ్యక్షుడిగా మాజీ ఉప సర్పంచ్ కాటేపల్లి సత్యనారాయణ (పెదబాబు) ఎన్నికయ్యారు. వారం రోజుల క్రితం ఈ పదవి కోసం ముగ్గురు పోటీ పడగా, వీరి పేర్లను పరిశీలకుడు అధిష్ఠానానికి పంపారు. ఈ క్రమంలో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు దేవినేని ఛలరాం, పరిశీలకులు నక్కనబోయిన వేణు, దొండపాటి ఏసుపాదం, ఎన్.హరిబాబు మరోసారి స్థానిక నాయకులు, పోటీలో ఉన్న నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, ఏకాభిప్రాయాన్ని సాధించారు. అధ్యక్షుడిగా కాటేపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా మామిడిశెట్టి గిరిబాబు, ప్రధాన కార్యాదర్శిగా పాకనాటి సత్యనారాయణలతోపాటు మిగిలిన సభ్యులను ఏక్రీవంగా ఎన్నుకున్నట్లు దేవినేని తెలిపారు. ఇంకా లోపూడి, ముసునూరు, గుడిపాడు గ్రామాల అధ్యక్షుల నియామకం జరగాల్సి ఉందని, ఒక్కొక్క గ్రామం నుంచి ఇద్దరు పేర్లు అధిష్ఠానానికి పంపినట్లు దేవినేని తెలిపారు.

వర్షపునీటిని భూమిలోకి పంపడమే లక్ష్యం



కొర్లకుంటలో నీటితొట్టెను ప్రారంభించి స్వచ్ఛ ఆంధ్ర బ్యానర్‌ను చూపుతున్న సర్పంచ్, ఎంపీడీవో

ముసునూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): వర్షపునీరు వృథాకాకుండా భూమిలోకి పంపేందుకు ప్రభుత్వం రెయిన్ వాటర్ స్ట్రక్చర్స్ చేపట్టినట్లు ఎంపీపీ కొండా దుర్గాభవాని, ఎంపీడీవో బి.ఏ సత్యనారాయణ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా మండలంలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాల్లో రూ. లక్ష92వేలతో నూతనంగా నిర్మించిన 12 రెయిన్ వాటర్ స్ట్రక్చర్లను అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే గ్రామాల్లో పశువుల దహార్తిని తీర్చేందుకు నూతనంగా నిర్మించిన నీటితొట్టెలను సైతం ప్రారంభించి, వినియోగంలోకి తీసుకువచ్చారు. రమణక్కపేటలో రహదారులపై ఉన్న చెత్తను తొలిగించి, రిక్షాల ద్వారా సంపద కేంద్రానికి తరలించారు. స్థానికులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సచివాలయం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొర్లకుంటలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి అనారోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కనబోయిన సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ సత్యప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తులిమెల్లి రంగరావు, కార్యదర్శి ఆరేపల్లి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు

కలిదిండి, మే 17 (ఆంధ్రజ్యోతి): వెంకటాపురం గ్రామంలో రూ.18 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఏఎంసీ మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి చొరవతో సీసీ రోడ్లు తమ ఇంటి ముందు పడటంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు యోగా, ధ్యానం అలవర్చుకోవాలి



కలిదిండి, మే 17 (ఆంధ్ర జ్యోతి): విద్యార్థులు యోగా, ధ్యానం అలవర్చుకోవాలని గ్రంథాలయాధికారి జె.రమేష్ బాబు అన్నారు. శనివారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా కలిదిండి గ్రంథాలయంలో విద్యార్థులకు యోగాసనాలు, ధ్యానం చేయటం నేర్పించారు. ధ్యానం, యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

కృష్ణారావుపాలెంలో 104 వైద్య శిబిరం

చాట్రాయి, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణారావుపాలెంలో శనివారం 104 వైద్య శిబిరం నిర్వహించారు. చనుబండ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ రోగులకు పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు.